దళిత, బహుజన, గిరిజనుల ఐక్య పోరాటంతోనే మోడీకి బుద్ధి చెప్పాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : దళిత బహుజన గిరిజనులందరూ మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటం చేయాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బైపాస్ రోడ్డులో సామాజిక న్యాయం ఆత్మగౌరవం జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు జనగణలో కులగణన చేపట్టాలని సామాజిక న్యాయం ఆత్మగౌరవం తదితర అంశాలపై దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలోకి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి గత 11 ఏళ్ళ కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతుందన్నారు. అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పేట్రేగిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆయన చెప్పారు. రాజ్యాంగం మానవ హక్కులు సామాజిక న్యాయం సమానత్వం సౌభ్రాతత్వాన్ని మోడీ ప్రభుత్వం పాతర వేసిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థల్లో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బిసిలు కోల్పోయారని అన్నారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభ లెక్క సందర్భంగా కులగణను చేపట్టి అందుకు ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందని అన్నారు. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా జనగణలో కులగణను చేపట్టి కులాల ప్రతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు దళితులు గిరిజనులు బహుజనులు మైనార్టీలు ఐక్యమై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్వీఎస్ కుమార్, సిపిఐ సమితి సభ్యులు సింహాద్రి కిరణ్ కుమార్, సింగన్న, చీపురుపల్లి విజయ్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాలకోసం కార్యాలయాలు చుట్టూ ప్రజల ప్రదక్షిణలు...!

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : జిల్లాలోని చాలా గ్రామాల్లో పాఠశాల, కళాశాల పిల్లలతోపాటు ఉద్యోగాలు చేసేవారి సైతం లేట్ బర్త్ ధృవీకరణ పత్రాలకోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న పనులు జరగడంలేదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. దీనికోసం డబ్బులు ఖర్చుతోపాటు రోజుల తరబడి పనులు మానుకొని కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తలెత్తుతుందని పలువురు వాపోతున్నారు. వాస్తవంగా పిల్లలు పుట్టిన వెంటనే వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది తదితరులు తప్పనిసరిగా నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరి వారు ఎందుకు నమోదు చేయడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నెలలో 10వ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించనున్న నేపథ్యంలో చాలా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సంబంధించి పలు రకాల చేర్పులు మార్పులు చేయడానికి బర్త్ ధృవీకరణ పత్రం ఉంటే కానీ వాటిని నమోదు చేసే పరిస్థితి లేదన్నది వాస్తవం. చాలామంది పిల్లలు దీనికోసం కార్యాలయాలు చుట్టూ పెద్ద ఎత్తున తిరుగుతుండడం కనిపించింది. సీతానగరం మండలంలోని పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటనలు చేశారు తప్ప ఇంతవరకు ఎక్కడ ఏర్పాటు చేయలేదు. దీనిపై మండల విద్యాశాఖ అధికారులను అడగ్గా జిల్లా అధికారులు ఏర్పాటు చేయమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆధార్ కేంద్రాలు పాఠశాలలో ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులు సమస్యలతో సతమతమగుతున్న వారి సమస్యలను తీర్చే నాధుడు కరువయ్యారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం విద్యార్థుల ఆధార్ నమోదులో లోటుపాట్లు సరిచేయడానికి ఆయా పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే సమయంలో జిల్లాలోని ఎక్కువగా లేట్ బర్త్ ధృవీకరణ పత్రాల కోసం తల్లిదండ్రుల ఆవేదనను గుర్తించి సత్వరమే ధృవీకరణ పత్రాలు పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఏపీ-సిఐఐ సమ్మేట్

విశాలాంధ్ర-సీతంపేట : ఆంధ్రప్రదేశ్ పెట్టుబడి దశను మార్చే వేదిక విశాఖపట్నం సిఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడ్డ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పడాల భూదేవి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో గ్లోబల్ కంప్యూటర్ హబ్ గా విశాఖపట్నం కేంద్రంగా ఎన్నో పెట్టుబడి వచ్చే విధంగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలలో సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ కార్యాచరణ చేశారని తెలిపారు. మొత్తం 613 ఒప్పందాలు, పెట్టుబడి నిధులు రూ.13,25,716 కోట్లు, 16, 13, 188 ఉద్యోగాలు యువతకు కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి రామనాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మెరిసిన ఏకలవ్య విద్యార్థినులు

విశాలాంధ్ర-పాచిపెంట : కొటకు పెంట ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిల్లో నిర్వహించిన వివిధ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఒడిశా రాష్ట్రం రౌర్కెలాలో నవంబర్ 11 నుంచి 15 వరకు నిర్వహించిన 4వ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో, ఏకలవ్య మోడల్ రెసిడెన్స్ స్కూల్ కోటికపెంట విద్యార్థినులు ధనుర్విద్య, వాలీబాల్, బాక్సింగ్, జూడో, ఖో-ఖో వంటి విభాగాల్లో మొత్తం 8 పతకాలు సాధించి విశిష్ట ప్రతిభ కనబర్చారు. పాఠశాల వాలీబాల్ జట్టు అద్భుత ప్రదర్శనతో జాతీయ స్థాయిలో రన్నరప్‌గా నిలవడంతో పాటు, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల స్కూల్ రాష్ట్ర ఛాంపియన్ బిరుదును కైవసం చేసుకుంది. సాంస్కృతిక రంగంలో కూడా విద్యార్థినులు సమాన ప్రతిభ చూపారు. మరేడుమిల్లిలో నిర్వహించిన 6వ సాంస్కృతిక & సాహిత్య మహోత్సవంలో, విద్యార్థినీ హిందీ ఎలక్యూషన్‌లో 1వ బహుమతి సాధించి తన ఆత్మవిశ్వాసం మరియు భాషా నైపుణ్యాన్ని ప్రతిభావంతంగా ప్రదర్శించారు. మరో విద్యార్థినీ వ్యాస రచనలో 1వ బహుమతి సాధించగా, విద్యార్థినీ ను పార్వతీపురం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయాలు మా విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ మరియు కష్టపడే స్వభావానికి ప్రతీక. వారి సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి వేదికను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామని ఏకలవ్య మోడల్ రెసిడెన్స్ స్కూల్ కోటికపెంట ప్రిన్సిపాల్ దేవేందర్ సింగ్ తెలిపారు. పాఠశాల విద్యా ప్రతిభ, క్రీడాస్ఫూర్తి, సాంస్కృతికాభివృద్ధిని మరింత ప్రోత్సహిస్తూ, ప్రతి స్థాయిలో విద్యార్థులు మెరుగు పరచుకునేందుకు అవసరమైన అవకాశాలను నిరంతరం అందిస్తుందని ప్రిన్సిపాల్ దేవేందర్ సింగ్ తెలిపారు.

మద్యం కేసులో 12 మందిపై బైండోవర్

విశాలాంధ్ర-సీతానగరం : మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 12 మంది ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడమైనట్లు ఎక్సైజ్ సీఐ పద్మావతి తెలిపారు. ఒక సంవత్సరం కాలంలో మరలా అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన యెడల ఒక లక్షరూపాయలు జరిమానాతోపాటు ఒకసంవత్సరం జైలు శిక్ష విధించబడునని తెలిపినారు. ప్రైవేట్ ఏ4మద్యం షాప్ యజమానులు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మధ్యాన్ని ఎం ఆర్ పిధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని,ఇతర రాష్ట్రాలకి చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ గాని,నాటు సారాయి గాని అమ్మకాలు జరిపినచో కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి లేదా 9440902373 నెంబర్ కి తెలియపరచాలని తెలిపారు.

నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

జిల్లాలో 1,22,260 మంది రైతులకు రూ.83.87 కోట్లు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం కింద జిల్లావ్యాప్తంగా రూ.83.87కోట్ల నిధులు 1,22,260 మంది రైతుల ఖాతాల్లో నేడు జమ కానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. పాలకొండ నియోజక వర్గంలో రూ. 22.75 కోట్లు, కురుపాం నియోజక వర్గంలో రూ. 26.94 కోట్లు, పార్వతీపురం నియోజక వర్గంలో 17.20 కోట్లు, సాలూరు నియోజక వర్గంలో రూ.16.98 కోట్లు వెరసి మొత్తం: రూ. 83.87 కోట్ల నిధులు విడుదల కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాచిపెంట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగే కార్యక్రమంలో పాల్గొని నిధులు విడుదల చేస్తారని అన్నారు. సాలూరు నియోజక వర్గంలోని ఏఎంసి ప్రాంగణంలో, పార్వతీపురం నియోజక వర్గంలోని అడ్డాపుశిలలో, పాలకొండ నియోజక వర్గంలోని వీరఘట్టం ఏఎంసి ప్రాంగణంలో జరిగే అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని నిధులు విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు.

ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఆధార్ క్యాంపును ఎంపీడీవో బి.వెంకటరమణ పరిశీలించారు. ఐదేళ్లు పూర్తయిన పిల్లల ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా చేయాలని, 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు రెండవ సర్వేలు ముద్రలు తప్పనిసరిగా అప్డేట్ చేయించుకోవాలని అలా ఆధార్ అప్డేట్ చేయకపోతే పిల్లలు ఆధార్ ఇనాక్టివ్ అవుతుందని, పిల్లలకు వచ్చే పథకాలు రేషన్, స్కాలర్షిప్ ఇతర పథకాల ఆగిపోతాయి కనుక ప్రతి ఒక్కరు ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని ఎంపీడీవో తెలిపారు. కాలేజీలో జరుగుతున్నటు వంటి మధ్యాహ్నం భోజనం పథకం పరిశీలించారు.

అక్రమ నిర్మాణ భవనాలను క్రమబద్ధీకరించుకోండి

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ నగర పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణ భవనాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ రత్నరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబర్ 225 ను విడుదల చేసింది అని1985 జనవరి నుంచి 2025 ఆగస్టు 31 వరకు నిర్మాణం పూర్తయిన నివాస,వాణిజ్య భవన నిర్మాణాలకు ప్లాన్ కు డివియేషన్ ఉన్న అన్ని భవన నిర్మాణాలకు రెగ్యులరైజేషన్ చేసుకొనేందుకు నవంబర్ 14 నుంచి 120 రోజులు 2026 మార్చి 11 వర కు ఆన్లైన్ ద్వారా గాని ఎల్ టీ పి ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. సొంత జరాయితి స్థలాలలో భూములలో నిర్మించిన వారు మాత్రమే అర్హులని అన్నారు. ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, గెడ్డలు, చెరువులు, బండలు మాస్టర్ ప్లాన్ లేని, లేఔట్ ఓపెన్ ప్లేస్ లోని భవనాలు నిర్మించిన వారు ఈ క్రమ బద్ధీకరణకు అనర్హులని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆటో ఢీకొని ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మరి సర్ల వెంకట్ నాయుడు విధులు నిర్వహించి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు ఆటో ఢీకొని మృతి చెందారు. పాఠశాలలో విధులు నిర్వహించి మంగళవారం సాయంత్రం ఇంటికి వస్తున్న సమయంలో మార్గమధ్యంలో విజయ బ్యాంకు వద్ద ఆటో ఢీకోడంతో వెంకట్ నాయుడు మృతి చెందాడు. సహ ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పాఠశాల ఉపాధ్యాయులు కన్నీరు మున్నీరవుతున్నారు.

రైతు సేవ కేంద్రాలలో నేడు అన్నదాత సుఖీభవ నగదు జమ

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రైతు సేవా కేంద్రాలలో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పై రైతు సేవ కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ అధికారి డి గిరిబాబు తెలిపారు. నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నగదును రైతులు ఖాతాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తున్నారని, మండల ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు,పీసా నాయకులు, మండల గ్రామస్థాయి నాయకులు,రైతులు 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు పీఎం కిషన్, అన్నదాత సుఖీభవ నగదు జమ చేస్తున్నందున మీ పరిధి రైతుసేవ కేంద్రలలో సచివాలయం నందు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొనాలని నాయకులకు అధికారులకు ప్రజలకు ఆయన కోరారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

ఉపాధి హామీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ పోతురాజు హెచ్చరిక

విశాలాంధ్ర- డుంబ్రిగుడ : గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తు ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని ఉపాధి హామీ పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొత్త నిబంధనలు తీసుకొస్తూ అబ్దిదారులను ఇబ్బంది గురిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరి వల్ల లక్షలాదిమంది కూలీలు ఉపాధికి దూరమవుతున్నారని చెప్పారు. వివిధ కారణాల పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 27 లక్షల మందిని డేటా బేస్ నుండి తొలగించారన్నారు.అందులో మన రాష్ట్రం నుండి అత్యధికంగా 15 లక్షల మందిని తొలగించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తొలగించే యోచన మానుకొని ఇప్పటివరకు ఉన్న బకాయి బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని కూటమి ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

అధికారులపై ఐటీడీఏ పీవో ఆగ్రహం

విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు

విశాలాంధ్ర-కొయ్యూరు : రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలో విధులు పట్లనిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలో రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలను పిఓ సందర్శించారు. ముందుగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరగడానికి గల కారణాలను ప్రధానోపాధ్యాయులు గోపాల్ వార్డెన్ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. కేకు తినడం వల్ల ఇలా జరిగిందని వారు చెప్పడంతో కాకమ్మ కబుర్లు చెప్పవద్దని మండిపడ్డారు మంచినీటి సరఫరా అయ్యే ప్రాంతాలను, వంటసాలను, మరుగుదొడ్లను, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన వాడేందుకు సిద్ధంగా ఉన్న ఉప్పు ప్యాకెట్లు పరిశీలించారు. కాలం చెల్లిన నూనె ప్యాకెట్లు ఎందుకు స్టోర్ రూమ్‌లో ఎందుకు ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో క్లాస్ రూమ్ లో ఏకాంతంగా మాట్లాడారు. అలాగే స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి కుళ్ళిన ఉల్లిపాయలు ఉండడంతో వార్డెన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు కూడా ఇలాంటి కుళ్ళిన ఆహార పదార్థాలు తింటారా అని ప్రశ్నించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో దుర్గంధం యద జల్లుతున్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ప్రసాదును ఆదేశించారు. అలాగే రాజేంద్రపాలెం పిహెచ్సిలో ఫుడ్ పాయిజన్ జరిగి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిన రోజు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉండ లేదని మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ పీవో దృష్టికి తీసుకువెళ్లడంతో హాస్టల్ విద్యార్థులకు సీరియస్‌గా ఉంటే బాధ్యతాయుతమైన డాక్టర్ వృత్తిలో ఉండి నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించారు. అనంతరం స్థానిక విలేకరులతో పిఓ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలలో జరిగిన సంఘటనపై విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం తప్పదని అన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ టి డబ్ల్యు క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

అమరావతిలో సిఎస్ సమీక్షతో అధికారులు ఉరుకులు పరుగులు : రాష్ట్ర రాజధాని అమరావతిలో సిఎస్ విజయానంద్ అల్లూరు జిల్లాలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలపై సోమవారం సమీక్ష నిర్వహించడంతో అధికారులు ఉరుకులు పరుగులు తీశారు. రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి నాలుగవ రోజు అవుతున్న ఉన్నత స్థాయి అధికారులు ఎవరూ కూడా ఈ పాఠశాలను సందర్శించలేదు. సిఎస్ సమీక్షతో హుటాహుటిన పాడేరు ఐటిడిఎఫ్ఓ తిరుమ ణి శ్రీ పూజ పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని పై ఆరా తీసారు.

పసి పిల్లలపై పాపం ఎవరిది : భారత్ ఆదివాసీ పార్టీ

విశాలాంధ్ర-సీలేరు : ఆదివాసీ హాస్టల్లో రోజుకొక చోట ఫుడ్ పాయిజన్ అవుతున్న నేపథ్యంలో పసి పిల్లలపై పాపం ఎవరిదని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమధ్య కాలంలో గిరిజన సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా విద్యార్థులు హస్పటల్లో చికిత్స పొందడం బాధకరమని, రాష్ట్రంలో కురుపాం సంఘటన తర్వాత వరుసగా రెండు, మూడు రోజులకోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, అధికారులు మిగతా వారు ఆందోళనకు గురి అవుతున్నారు. నిజానికి గిరిజన సంక్షేమ హాస్టళ్లలో గతం కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నప్ప టికి, ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలకు హాస్టల్ నిర్వాహకులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందని, హాస్టల్లో ఉడికి ఉడకని అన్నం, ఆహారపదార్థాలు పెట్టడం, తల్లిదండ్రులు పిల్లల మీద ప్రేమతో బయట దొరికే తినుబండరాలతో పాటు మాంసం, చేపల కూరలు లాంటివి ఇంట్లో వండి హాస్టల్లోకి తీసుకెళ్లి పెట్టడం కూడా కొన్ని సందర్భాలలో కారణం అవుతుందని, ఏది ఏమైనా చిన్న చిన్న పిల్లలు హాస్టల్లో ఇలా ఫుడ్ పాయిజన్ కారణంగానో లేక వేరే కారణంగానో హస్పటల్‌కి వెళ్ళడం వల్ల అందరూ ఆందోళనకు గురవుతున్నారు. తల్లిదండ్రులు ఆలోచించాలి, హాస్టల్ నిర్వాహకులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం ప్రతి గిరిజన సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేకంగా ఒక హెల్త్ అసిస్టెంట్‌ని నియమించాలని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్స్ హాస్టల్స్‌పై ప్రత్యేక దఅప్టి పెట్టాల్సి ఉండగా, ఆపని మాని వేరే పనులమీద దృష్టి పెట్టడం శోషనీయం, బాధకరంమని, భవిష్యత్తులో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, పిల్లల తల్లిదండ్రుల సమన్వయంతో హాస్టల్ నిర్వహణ బాగుండాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

మండల కేంద్రంలో బాలికల బీసీ హాస్టల్ నిర్మాణం కొరకు భూమి పూజ

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం బాలికల బిసి వసతి గృహానికి భూమి పూజ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమక్షంలో నిర్వహించారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో సుమారుగా 208 మంది విద్యార్థులు ఉన్నారు. బీసీ వసతి గృహం ఏర్పాటు చేయడం వల్ల పాఠశాలకు దూరం నుండి వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రులకు భారం తగ్గించే విధంగా ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగరాజు తెలిపారు. ఈ వసతి గృహం ఏర్పాటు చేయటం వల్ల వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్ చేయవచ్చునాని ఆయన తెలిపారు. వసతి గృహం ఏర్పాటు చేయడానికి పాఠశాల చైర్మన్ లకే రామకృష్ణ చొరవ చూపించి అధికారులకు పలుమార్లు వినతులు తెలియజేయడం వలన వసతిగృహం పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జి మాడుగుల పోలీస్ శాఖ ఎస్సై షణ్ముఖరావు, సర్పంచ్. కిముడు రాంబాబు ఎంపీటీసీ మత్స్యరాస విజయ కుమారి, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, మత్స్యరాస రామరాజు, టిడిపి పంచాయతీ ప్రెసిడెంట్ కెవిఎస్ఎస్ వరప్రసాద్, మత్స్యరాస నారాయణరాజు, గణేష్ మాస్టర్, పీసా కమిటీ బోనంగి సూరి పడల్, కిముడు మణికంఠ, అడప బాబురావు, పాఠశాల టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడ రాధాకృష్ణ

- జిల్లా అధ్యక్షుడినిగా పాంగి నాగేష్

విశాలాంధ్ర మరిడిమిల్లి/పాడేరు : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రెండవ మహాసభలను మారేడుమిల్లిలో నిర్వహించారు. రెండవ మహాసభకు గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి సత్యనారాయణమూర్తి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ, రాష్ట్ర ఆర్గనైజింగ్ నాయకులు మోటార్ రాముడు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ హాజరై విజయవంతంగా పూర్తిచేశారు. అనంతరం అల్లూరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడ రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షుడిగా పాంగి నాగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా 15 మంది సభ్యులతో జిల్లా సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అందులో వాసం రాము ,గోము దుర్గా, తాంగుల గంగరాజు, పుత్తూరు చిన్నారావు, నైని దినేష్ రెడ్డి , సున్నం శ్రీను, సోడే కన్నారావు, ఇరివాడ సత్యవాణి, దర్శి సతీష్,పుట్టుకూరి దార మల్లేష్, లను ఎన్నుకున్నారు.

డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-అరకులోయ : నషా ముక్త్ అభియాన్ కార్యక్రమం ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం డిగ్రీ కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు పుస్తకపఠనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .పి. కొండబాబు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు వై.విజయలక్ష్మి, ఎం అనిత కుమారి అధ్యాపకులు పి కొండబాబు, కే భవాని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి చిన్నారుల ఎత్తు, బరువు తప్పనిసరి : ఐసిడిఎస్ పిఓ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎత్తు, బరువులు ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేసుకోవాలని అలాగే గర్భిణీలకు ఇస్తున్న బాల సంజీవిని వివరాలు కూడా సక్రమంగా ఉండాలని పార్వతీపురం సిడిపిఓ జె.రేఖ రాణి సూచించారు. మండలంలో పెద్ద బండపల్లి సెక్టార్ పరిధిలో గల అంగన్వాడి కేంద్రాలను ఆమె సందర్శించారు. కేంద్రాలకు వస్తున్న చిన్నారుల హాజరు అలాగే గర్భిణీలు బాలింతలకు అందుతూ వస్తున్న పౌష్టికాహార వివరాలను నేరుగా లబ్ధిదారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. చిన్నారుల ఎత్తు బరువులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అలాగే గర్భిణీల విషయంలో సక్రమంగా పౌష్టికాహారం గుడ్లు, పాలు వంటివి అందాలన్నారు. కేంద్రానికి వచ్చే చిన్నారులకు ముస్తాబు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పర్యటనలో ఆమె వెంట సూపర్వైజర్ వంగపండు భవాని కార్యకర్తలు ఉన్నారు.

సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా కమిటీలు

ఎమ్మెల్యే శిరీషా దేవీ

విశాలాంధ్ర-దేవీపట్నం : తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా మండలంలో వివిధ కమిటీ లు వేయటం జరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవీ పేర్కొన్నారు. దేవీపట్నం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల మండలంలో ఆ పార్టీ గ్రామ వార్డు పంచాయతీ మండల కమిటీలను సన్మానించే దిశగా మంగళవారం ఇందుకూరు లోని నిక్ ఫాం పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీంతో మూడు మండలాల కమీటీలు పాల్గొనగా సుమారు 500మందితో ఘనంగా నిర్వహించారు. పసుపు జెండాలు రెప రెప లాడాయి. తెలుగుదేశం పార్టీలో కొత్తగా వేసిన కమిటీలతో పాటు తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ తెలుగు తమ్ముళ్ల మధ్య కొంత రసా భసా కూడా చోటుచేసుకుంది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దిశగా అందరు కలిసికట్టుగా పని చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం శ్రేణులు అందరు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-గంగవరం:జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా, విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గంగవరం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయురాలు పి. ఉమాదేవి, మరియు బాలుర పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆర్. ప్రసాద్ రెడ్డి మరియు పాఠకులు పాల్గొనడం జరిగింది. గ్రంథాలయ అధికారి, ఉపాధ్యాయులు న్యాయ నిర్ణయతలగా విద్యార్థులను ప్రోత్సహించారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు స్నాక్స్ అందించి పోటీను ముగించడం జరిగింది.

పారిశుధ్యానికే అధిక ప్రాధాన్యత

డిపిఓ కొండలరావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : గ్రామస్థాయిలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు జరగాలని ఇంటి నుంచి ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించి ఆయా చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలకు తరలించాలని డిపిఓ కొండలరావు సూచించారు. మండలంలోని పెదమరికి పంచాయతీ పరిధిలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరుగుతున్న విధానాన్ని మంగళవారం అయినా ఉదయాన్నే పరిశీలించారు. ఈసందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ వ్యర్థాలను రోడ్ల పైన కాలువల్లో పారవేయడం సరైన పద్ధతి కాదని ,ఈ విషయంలో మహిళలు ప్రభుత్వానికి సహకరించి ఇంటి వ్యర్థాలను చెత్త సేకరణకు వచ్చే సిబ్బందికి అందించాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య మేరకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు కాలువలో కూడికలు తీయడము రక్షిత మంచినీటి పథకాలు వద్ద క్లోరినేషన్ వంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పాపారావు తో పాటు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సిబ్బంది ఉన్నారు.

నీలంవలస జలపాతాన్ని డిఆర్డిఏ పిడి సందర్శన

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలంలో గల నీలంవలస గ్రామ సమీపంలో జలపాతం ను పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి డిఆర్డిఏ సిబ్బందితో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పర్యాటకలుతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యకటలకు సౌకర్యార్థం మహిళా లబ్ధిదారులను గుర్తించి రుణం మంజూరు చేసి పాన్ షాప్ పెట్టించాలని వెలుగు ఏపిఎం రెడ్డి శ్రీరాములుకు సూచించారు. గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పర్యాటకులకు అవగాహన కల్పించాలని కోరారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు పాచిపెంట మండలంలో అన్ని జలపాతాలు పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి, వెలుగు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివిజె పాత్రో, డిఆర్డిఏ డిపిఎంలు జయశ్రీ, ధర్మారావు, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు, బంగారమ్మ, స్త్రీ ఏజీఎం కామరాజు వెలుగు ఏపీఎం శ్రీరాములు పాల్గొన్నారు.

వరహాలగెడ్డ పోరంబోకు స్థలంలో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయవద్దు

మున్సిపల్ కమిషనర్‌కు సీపీఎం వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : వరహాల గెడ్డ పోరంబోకు స్థలంలో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయవద్దని మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రాజుని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.వి.రమణ, పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ ప్రధానంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రోత్సాహంతోనే పట్టణంలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయని, ఫలితంగా పట్టణ ప్రజలు తరచూ ముంపునకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2017 భవన నిర్మాణ నిబంధనల ప్రకారం నీటి ప్రవాహాలకు ఆటంకం కలిగే విధంగా నిర్మాణాలు చేపట్టకూడదని ఇది అత్యంత ప్రమాదకరమని సుప్రీంకోర్టు కూడా అనేక సందర్భాల్లో వెల్లడించిందని తెలిపారు. ఇంత తీవ్రమైన తప్పిదాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చేస్తున్నారని విమర్శించారు.. పార్వతీపురం పట్టణంలో నీటి ప్రవాహాలైన గెడ్డలు, నీటి సమూహా లైన చెరువులలో నిబంధనలకు విరుద్ధముగా,అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై సమగ్రమైన సర్వే నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్‌ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే భవన నిర్మాణ అనుమతుల్లో కచ్చితంగా వరహాల గెడ్డకు ఆనుకొని ఉన్న స్థలాలలో నిర్మాణాలు చేపట్టకుండా నిరోధించాలని, చెరువు గర్భాలలో నిర్మాణాలకు పరిమితులు విధించాలని డిమాండ్ చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం నాయకులు విమర్శించారు ఇప్పటికైనా పార్వతీపురం పట్టణ సమగ్ర అభివృద్ధికి భవన నిర్మాణాలు విషయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, లోకాయుక్తలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు బి సూరిబాబు, పి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు ఆరోగ్యంపట్ల అధికారులు నిర్లక్ష్యం వద్దు

పాడేరు బిజెపి ఇన్చార్జ్ రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు

విశాలాంధ్ర-కొయ్యూరు : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని బిజెపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు సూచించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఫుట్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైై రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థినిలను ఆయన పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య విషయమై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో ఇటీవల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న విషయం కలచివేస్తోందన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏజెన్సీలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ వంటి సంఘటన పునరావడం కాకుండా చర్యలు తీసుకోవాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు .అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థినులు ఎందువల్ల అనారోగ్యం పాలయ్యారనే విషయమై పాఠశాల హెచ్ఎం గోపాల్ వార్డెన్ జ్యోతి తో పాటు ఏటీడబ్ల్యువో క్రాంతి కుమారును వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వంటశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులు తాగేందుకు ఎక్కడి నుంచి వాటర్ వస్తుందో ఆ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

విద్యార్థులకు శక్తి టీంలు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, ఎఎస్పీ, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ మనీషా వంగలరెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీం పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పార్వతీపురంలోని ఎంజెపిఎపిబిసిడబ్ల్యూఆర్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు, అలాగే గరుగుబిల్లి మండలం తోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహాలు, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, బాల్య వివాహం 1098, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, మహిళా కానిస్టేబుళ్లు రామలక్ష్మి, నిర్మల, పద్మ శక్తి టీం పాల్గొన్నారు.

కంపోస్టు తయారీపై ఆర్.పి.లకు శిక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్,ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పార్వతీపురం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లోని మెప్మా రిసోర్స్ పర్సన్ కు కంపోస్ట్ తయారీపై ఒక రోజు శిక్షణను మంగళవార స్థానిక మున్సిపల్ సమావేశ మందిరం లో నిర్వహించారు.ఈ శిక్షణలోవ్యర్థాలను వేరు చేయడం,తడి చెత్తను కంపోస్ట్ గా మార్చడం ఆ కంపోస్ట్ ను తిరిగి టెర్రస్ గార్డెన్ అనే అంశాల పైన,ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షన్ వంటి అంశాలపై తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి శిక్షకులుగా వెంకటేశ్వరరావు, పార్వతీపురం జిల్లా కోఆర్డినేటర్ గణపతమ్మ, విజయనగరం జిల్లా కోఆర్డినేటర్ నారాయణమ్మ శ్రీకాకుళం జిల్లా కోఆర్డినేటర్ దేవి శిక్షణను ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు శిక్షణ తరగతుల ప్రారంభిస్తూ ప్రతి ఆర్.పి తమ సామర్థ్యాలను ఎల్లవేళలా మెరుగుపరుచుకోవాలన్నారు.బెస్ట్ ప్రాక్టీసెస్ నేర్చుకుంటూ తన వృత్తిలో తమదైన ముద్రను వేసుకోవాలని,అందుకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయి కావున ఈ శిక్షణ తరగతులు వినియోగించుకోవాలన్నారు.ఈ శిక్షణా తరగతులను విజయవాడ నుండి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి, ఆర్డిఎంఏ, సిడియంఎ యూట్యూబ్ లైవ్ లో ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి కార్యదర్శులకు స్వచ్ఛభారత్,స్వచ్ఛ పార్వతీపురం కొరకు దిశా నిర్దేశం చేశారు.

ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం రైతుపక్షపాతి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం రైతుపక్షపాతి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతని, రైతు సంక్షేమమే ఆయన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. మంగళవారంనాడు మండలంలోని నిడగల్లు గ్రామంలో రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకం 80కేజీలధాన్యం1911 రూపాయల 20 పైసలుకు, సాధారణ రకం ధాన్యం 1895 రూపాయల 20 పైసలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు గంటలవ్యవధిలో డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు . ఉచితంగా గోనెసంచులు సరపరా చేస్తామని, లేబర్ ఛార్జీల భారం కూడా ప్రభుత్వానిదేనని, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చేయాలని తెలిపారు. 2లక్షల 50వేల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని తెలిపారు. జిల్లాలో అగ్రికల్చర్, హార్టీ కల్చర్‌కు, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ వైశాలి దీనికి సంబంధించి అన్ని వివరాలను క్లుప్తంగా తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆమె తెలిపారు. రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డిఎం సివిల్ సప్లై శ్రీనివాసరావు, డిఎస్ఓ బాలసరస్వతి, తహసిల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఏవో అవినాష్, ఎస్ఐ రాజేష్, డిప్యూటీ తహసిల్దార్ ఉమామహేశ్వరరావు, పలువురు అధికారులు టీడీపీ నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతువేణుగోపాలనాయుడు, సాల హరిగోపాల రావు, దామినేని భానుప్రసాద్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకటనాయుడు, గుంట్రెడ్డీ రవికుమార్, గాజాపు శ్రీనివాసరావు, సర్పంచ్ ఆరుద్రమ్మ, వైస్ ఎంపీపీ టి. సూర్యనారాయణ, బర్ల వెంకటరమణ, ఉప సర్పంచ్ బర్ల సింహాచలంనాయుడు, కర్రి రామకృష్ణ, పరువాడ తిరుపతిరావు, గంట శ్రీను, మరడాన శివున్నాయుడు, శనపతిరాజు పాత్రుడు, బర్ల తిరుపతినాయుడు, గాజాపు వెంకటనాయుడు, కె.అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, బొన్నాడ సత్యనారాయణ, జొన్నాడ గరికయ్య, ఇజ్జాడ రాంబాబు, తెంటు వెంకట అప్పలనాయుడు, మజ్జి దత్, పైల నాగభూషణరావు, ఉడమల సూర్యనారాయణ,తేలు చంద్రశేఖర్, ఆవాల గౌరినాయుడు, బోగి శంకరరావు, ప్రసాద్, కోట్నాన రామకృష్ణనాయుడు, ఎగిరెడ్డి భాస్కరరావు, రెడ్డి సింహాచలం నాయుడు, రెడ్డి రామకృష్ణ, గొట్టాపు అప్పారావు, యాండ్రాపు ప్రసాదరావు, రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, పైల నాగభూషణరావు, శ్రీనివాసరావు, వంజరాపు గుంపస్వామినాయుడు, శ్రీరాములునాయుడు, బూరాడ చిరంజీవి, మర్రాపు సత్యనారాయణ, బొంగు సత్యనారాయణ, గుణుపూరు అన్నంనాయుడు, బలగ శ్రీనివాసరావు, వాకాడ పారినాయుడు, గౌరునాయుడు, తేలు చంద్రశేఖర్, కొల్లి సురేష్,సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, కళ్యాణ బలరాం, యాళ్ల రామినాయుడు, బోను శ్రీనివాసరావు, సోమిరెడ్డి రమేష్, మండలంలోని వ్యవసాయ సహాయకులు, నిడగల్లు సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ ధనలక్ష్మి, గ్రామ రెవెన్యూ అధికారి మోహిని, సహకార సంఘం సిఈఓ తదితరులతోపాటు రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళ్లబురుడిని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ప్రజలు పార్టీ నాయకులు సహాయ సహకారాలు అందిస్తే ప్రభుత్వ పరంగా తాళ్లబురిడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హామీ ఇచ్చారు. మంగళవారం గ్రామంలో రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించేందుకు వచ్చిన ఆయన గ్రామంలో పర్యటించారు. గ్రామ కోడలు గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఎంతో విద్యావంతులు, వ్యాపారవేత్తలు ఉన్నారని ప్రజలు పార్టీ నాయకులు సమన్వయంగా కలిసి గ్రామానికీ అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వపరంగా ఇటువంటి నిధులు వచ్చిన కేటాయించేందుకు తాను సిద్ధంగా ఉంటానన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తన ఎన్నికల తొలి ప్రచారం తాళ్ల బురిడీ గ్రామం నుంచి ప్రారంభించానని, దేవుడి దయతో ప్రజల సహకారంతో చంద్రబాబు పాలన పై నమ్మకంతో తాను గెలుపొందడం తాళ్లబరుడికి తనకు రుణానుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. అనంతరం గ్రామంలో గల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సంతర్పణ పాల్గొన్నారు.

ఈనెల 28న ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల గ్రీవెన్స్

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఈనెల 28న శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. నవంబర్ 28వ తేదీన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గం.లకు గ్రీవెన్స్ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారని, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు (రిటైర్డ్) ఇందులో పాల్గొని తమ సమస్యలను ఈ గ్రీవెన్స్‌లో దరఖాస్తులను అందజేయవచ్చన్నారు.

నేడు టూరిజం అభివృద్ధికి ఫుడ్ స్టాల్స్, ఆటో నిర్వాహకులతో సమావేశం

విశాలాంధ్ర-సీతంపేట: టూరిజం అభివృద్ధిలో భాగంగా ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో అద్దె ప్రాతిపదికన ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసుకొని నిర్వహించుటకు మరియు ఆటో నిర్వాహణకు దరఖాస్తులు చేసుకున్న నిర్వాహకులు బుధవారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కుకు హాజరుకావాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ న్టీఆర్ అడ్వెంచర్ పార్క్ లోపల ఫుడ్ స్టాల్స్, సీతంపేటకు వచ్చే పర్యాటకులను ఆటోలో తిప్పుటకు ఆసక్తి కలిగిన ఆటో నిర్వాహకులు హాజరుకావాలని తెలిపారు.

ఫిర్యాదులను వెనక్కి తీసుకుంటాం...

లక్షలు డిమాండ్ చేసిన కూటమి నాయకులు

సామాజిక మాధ్యమాల్లో చర్చి రేపుతున్న ఆడియో రికార్డులు

విశాలాంధ్ర-కొమరాడ : గ్రామపంచాయతీలో నిధులు దుర్వోగమైనట్లు కోటమ నాయకులు ఫిర్యాదులు చేసి తిరిగి ఫిర్యాదుల వెనక్కి తీసుకొని ఎందుకు పంచాయతీ కార్యదర్శులు అధికారుల నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ఆడియో రికార్డులు వైరల్ కావడంతో మండలంలో తీవ్ర చర్చి జరుగుతుంది పంచాయితీ నిధులు పరిరక్షించడంతో పాటు అయా గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన మేరకు పంచాయితీ నిధులు ఖర్చు చేయడంలో మండల పరిషత్ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి జవాబుదారీగా ఉండాలి. అయితే పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో అధికారుల అసమర్థత, జవాబుదారితనం లేని కారణంగా కొంతమంది గ్రామ కార్యదర్శులు నిధులను కొల్లగొడుతూ అవినీతికి పాల్పడుతున్నారు. మండల కేంద్రం కొమరాడ గ్రామపంచాయతీలో గత పదిహేళ్లుగా లక్షలాది పంచాయితీ నిధులు పక్కదారి పట్టించి స్వాహా చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నేటికీ ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు మారారు ఏళ్లు గడుస్తున్నప్పటికీ పంచాయతీ నిధులు ఎంత మేరకు స్వాహా చేశారు.ఎవరెంత తిన్నారన్న వాస్తవాలు ఇప్పటికీ బయటకు రావడం లేదు. సంబంధిత అధికారులు కూడా స్పష్టంగా చెప్పలేకపోవడం వారి అసమర్థతకు అద్దం పడుతోంది. వారి బాధ్యత రాహిత్యాం, జవాబు లేని తనం స్పష్టంగా కనిపిస్తోంది. దర్యాప్తు పేరట కాలయాపన చేస్తున్న తప్ప ఇంతవరకు ఎటువంటి పురోగతి సాధించలేదు. అయితే కొమరాడ పంచాయతీ సంబంధించి నిధులు దుర్వినియోగం పై ప్రతిరోజు ఆసక్తికర విషయాలు కొత్త కొత్తగా వెలుగు చూస్తున్నాయి. ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తున్నాయి ఇటీవల ఆ పంచాయతీకి చెందిన కూటమి నాయకులు పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ఇటీవల ఉన్నతాధికాలకు ఫిర్యాదు చేసారు. ఆ మేరకు పంచాయతీ రికార్డులను పరిశీలించి ఎంతమేర ఆ నిధులు స్వాహా చేసారు, ఎవరెవరు బాధ్యులు అన్న వాస్తవాలు ఇ ప్పటికీ అధికారులు చెప్పలేకపోతున్నారు. అయితే పంచాయతీ రికార్డులను పరిశీలించి ఎంత మేర నిధులు దుర్వినియోగం అయ్యాయిన్న వాస్తవ విషయాలు నేటికీ కొలిక్కి రావడం లేదు. అధికారులు కూడా ఎటూ తేల్చలేకపోతున్నారు. అయితే ఆ నిధులు ఎంత మేర దుర్వినియోగం చేశారన్న వాస్తవ పరిస్థితులు ఎటు తేల్చలేక ఉన్నతాధికారులకు కూడా తీవ్ర తలనొప్పిగా మారింది. దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప ఇం తవరకు ఎవరిపై చర్యలు తీసుకోవడం లేదు. ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో దీంతో సంబంధిత పంచాయితీ కార్యదర్శులు తీవ్ర మానసిక ఆందోళన గురవుతున్నారు. ఇదే అదునుగా స్థానిక కూటమి నాయకులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు చరవాణి ద్వారా కొంత మొత్తం మాకు ముట్ట చెపితే మా ఫిర్యాదును మేము వెనక్కి తీసుకుంటామం టూ ఐదు లక్షల మేరకు డిమాండ్ చేసినట్లు పలు సామాజిక మాధ్యమాల్లో ఆడియో రికార్డులో వైరల్‌గా మారాయి. ఇప్పటికే సుమారు పదివేల రూపాయలు సంబంధి కూటమి నాయకులకు చరవాణి ద్వారా ఇచ్చినట్లు సంబంధిత కార్యదర్శులే బహిర్గతం చేస్తున్నట్లు ఆరోపణ వస్తున్నాయి.ఈ వార్త కాస్త మండలంలో హల్చల్ గా మారింది. ఇదిలా ఉండగా గుమ్మడ సచివాలయం కార్యదర్శి ఇంటి పన్నుల నిధులు, పంచాయితీ నిధులు తినేశారన్న ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేయాల్సి ఉంది. మండలంలోని 31 గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయంపై జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో బాధ్యతగా విచారణ చేపట్టాల్సిన ఉన్నప్పటికీ పూర్తిచేయలో ఆ విధంగా జరగడం లేదు. దీంతో పంచాయతీ కార్యదర్శులు నిదురు దుర్వినియోగంపై అధికారులు చర్యలు తీసుకుంటే పంచాయతీలు అభివృద్ధి జరుగుతుంది తప్ప నిర్లక్ష్యంగా ఉంటే ప్రతి పంచాయతీ కార్యదర్శి ఇదే అలవాటుగా మారుతుందని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి కూటమి నాయకులు గ్రామాల అభివృద్ధి చేసే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకొని సమస్యలు పరిష్కారం చేసుకోలే తప్ప ఇలా తప్పుడు ఫిర్యాదులు చేసి తిరిగి ఫిర్యాదులు వెనక్కి తీసుకుని ఎందుకు డబ్బులు డిమాండ్ చేయడం సరికాదని ఇలా అయితే ఇక్కడ విధులు నిర్వహించడం కష్టతరంగా ఉందని సిబ్బంది నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి నిజ నిర్ధారణలు చేసి నిధులు దారి మల్లైతే రికవరీ చేసి పంచాయతీలు అభివృద్ధికి సహకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చిరుధాన్యాలతో ఎంతో ఆరోగ్యానికి

గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త ఉమా జ్యోతి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : నిత్యజీవితంలో చిరుధాన్యాల ఉపయోగాన్ని పెంపొందించుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు పోషక విలువలు పెరుగుతాయని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఉమా జ్యోతి అన్నారు. మండలంలోని చిన్న బండపల్లి గ్రామంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్ర రాష్ట్ర ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. చిరుధాన్యాల వినియోగం పట్ల ప్రజలకు రైతులకు మహిళలకు శాస్త్రవేత్త జ్యోతి అవగాహన కల్పిస్తూ వాటి యొక్క ఉపయోగాలను వివరించారు. జొన్న రవ్వను అల్పాహారంగా ఉపయోగించడం వలన డయాబెటిస్ (షుగర్) వ్యాధిగ్రస్తులు తమ యొక్క దయబేటీస్ (సుగర్ లెవెల్స్) స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చని, జీర్ణ కోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులు ఉపయోగించుకున్నట్లయితే తమ జీర్ణ కోస సంబంధిత సమస్య నుంచి బయటపడడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవనసైలిని పొందవచ్చని ఆమె అన్నారు. హృద్రోగ (గుండె) సమస్యలతో బాధపడేవారు ఈ జొన్న రవ్వను అల్పాహారంగా తీసుకున్నట్లయితే సమస్య భారి నుండి కాపాడకోవడమే కాకుండా తమ ఆరోగ్యాన్ని తామే మెరుగు పరుచుకొనే స్థితికి చేరుకుంటారని ఆమె అన్నారు. అంతే కాకుండా ఈచిరుధాన్యాలను ప్రథమ ఆహారంగానే కాకుండా చిన్నారులకు ఇచ్చే తినుబండారాలుగా తయారుచేసి ఇవ్వడం వలన కూడా వారి ఆరోగ్యం మరింత మెరుగవుతుందని అన్నారు. ఈ చిరుధాన్యాలను వినియోగించడం వలన మహిళలు ఆర్థికంగా ఉపాధి పొంది తమ జీవన శైలిని మెరుగుపర్చుకోవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అమ్మ రోజులు, అంగన్వాడీ టీచర్స్ హేమలత, సరోజినీ, సన్యాసమ్మ , మహిళా రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. 14న గ్రంథాలయ వాస్తవాల జెండా ఆవిష్కరించి ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు గ్రంథాలయంలో విద్యార్థులకు చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. పుస్తకాల ప్రదర్శన, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు తోపాటు కుర్చీ ఆటలు రన్నింగ్ మంచి ఆటలు పోటీలను విద్యార్థులకు నిర్వహిస్తున్నారు. ఈ ఆటల పోటీల్లో విద్యార్థులు చిన్నారులు రోజువారీగా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు, రాజకీయ నాయకులు, కళాశాల అధ్యాపకులు గ్రంథాలయం అంటే ఏమిటి, గ్రంథాలయం వల్ల కలిగే ఉపయోగాలు ఏవిధంగా ఉంటాయి. అనేదానిపై విద్యార్థులకు అవగాహన పరుస్తున్నారు. గ్రంథాలయంలో కథల పుస్తకాలతో పాటు ఉన్నత చదువులకు, ఉన్నత ఉద్యోగాలకు ప్రిపేర్ కావడానికి కావలసిన కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంటాయని విద్యార్థులకు చైతన్య పరుస్తున్నారు. ప్రధానంగా పుస్తకాలు చదవడం వల్ల కలిగే విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన పరుస్తున్నారు. వివిధ రకాల అట్ల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు చిన్నారులకు ముగింపు చివరి రోజు 20న బహుమతులను ప్రధానం చేయనుండటంతో విద్యార్థులు మరింత ఆసక్తిగా, సరదాగా, ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొంటున్నారు. మంగళవారం ఐదవ రోజు స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు కృషి ఆటల పోటీలను ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత, సిబ్బంది ఎస్ సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు కమల్, దివాకర్, ఎస్ సత్యమ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా భద్రతకి శక్తి యాప్

విశాలాంధ్ర-ఎటపాక: మహిళా భద్రత కి శక్తి యాప్ అని ఎటపాక సిఐ పేర్కొన్నారు. బుధవారం శక్తి యాప్‌పై మహిళలు, విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో ఎటపాక సిఐ కన్నప్ప రాజు, ఎస్సై అప్పల రాజు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఐ మాట్లాడుతూ యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకో వాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా ద్వారా ఫిర్యాదు చేయవ చ్చునన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు. అంతే కాకుండా మాదక ద్రవ్యాలు , మానసిక ఔషధాల చట్టం, పై అవగాహన కల్పించారు.

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-అనంతగిరి:జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి నారాయణ మూర్తి ప్రజారోగ్యం పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ నిమిత్తం అనంతగిరి మండలం అనంతగిరి గ్రామపంచాయతీ నందు సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఐ.వీ.ఆర్.ఎస్ ఫోన్ కాల్స్ పై తగు సూచనలు చేయడం జరిగింది, ప్రతి గ్రామపంచాయతీ కూడా లిప్రజారోగ్యం పారిశుద్ధ్యం మరియు త్రాగునీటిలి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. ఈ విషయంలో పంచాయతీ సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శులు మరియు పారిశుధ్య కార్మికులు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. మరి ముఖ్యంగా ప్రభుత్వ ఆదేశాలు ప్రకారంగా ఏప్రిల్ ఒకటి 2025 దినం నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించి ఉన్నామని కావున ప్రజలు వ్యాపారస్తులు ఈ విషయం గమనించి ప్లాస్టిక్ వస్తువులు వాడకని తగ్గించుకోవాలని సూచించారు, అనంతరం అనంతగిరి గ్రామ సచివాలయం సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా జరిగే విధంగా కృషి చేయాలన్నారు, పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరించి వాటిని గ్రామపంచాయతీలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద తడి చెత్త పొడి చెత్త గా వేరు చేసి అనంతరం వాటితో వర్మీ (ఎరువు) తయారుచేసి రైతులకు తక్కువ ధరకే అమ్మకాలు చేయవలసి ఉంటుందని ఇది చాలా మంచి కార్యక్రమం అని ఇందులో ప్రజలంతా కూడా భాగస్వాములు అయితే ఈ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం యొక్క ఉద్దేశం విజయవంతమవుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ పారిశుధ్య పనులపై ప్రభుత్వం ప్రతినెల నిర్వహించే ఐ.వీ.ఆర్.ఎస్ ఫోన్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత పంచాయితీ కార్యదర్శి , సచివాలయ సిబ్బంది మరియు గ్రామపంచాయతీ క్లాప్ మిత్ర లు మరియు సిఆర్పి దే అన్నారు. ఈ ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్ అనేది ప్రభుత్వం చే నిర్వహించబడుతుంది దీని ప్రధాన ఉద్దేశం పారిశుద్ధ్య పనుల్లో జవాబుదారితనం చేకూర్చడానికి కావున ప్రజలు కూడా ఈ ఫోన్ కాల్స్ పై తమ అభిప్రాయాలను తెలియజేయవలసి ఉంటుందని తద్వారా మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించడానికి గ్రామపంచాయతీ సిబ్బందికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో త్రాగునీరు సరపర విషయమై ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించవలసిన బాధ్యత గ్రామపంచాయతీకి ఉంది అన్నారు, ప్రతి త్రాగునీటి సరఫరా ట్యాంక్ ను ప్రతిరోజు నీటిని విడుదల చేసే ముందు క్లోరినేషన్ చేయాలని అదేవిధంగా ప్రతి నెల రెండు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడమైనది. అనంతగిరి గ్రామపంచాయతీ ని ఎకో టూరిజం పంచాయితీ గా మార్చుటకు కృషి చేయాలని పంచాయితీ కార్యదర్శి,సచివాలయం సిబ్బంది నీ చూసించారు,ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ప్రభాకర్ రావు , అనంతగిరి మండల డిప్యూటీ ఎంపీడీవో . పి నరసింగ రావు , ఆర్డబ్ల్యూఎస్ జేఈ గౌతమ్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. దేవా, అనంతగిరి సచివాలయ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

రైతులకు అవసరం లేని వైపు చెక్ డాం పంట కాలువల నిర్మాణం

చలించని ఇరిగేషన్ అధికారులు

రైతులకు ఉపయోగపడే వైపు పంట కాలువలు నిర్మించాలి

నిట్ట మామిడి పాలెం గిరిజన రైతుల ఆవేదన

విశాలాంధ్ర- జి కే వీధి: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జర్రెల నిట్ట మామిడిపాలెం గ్రామ పరిధిలో చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణంలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతులకు నీరందేలా ఉండాల్సిన చెక్‌డ్యామ్ కాలువను అసలు అవసరం లేని వైపుకు మళ్లించడం రైతుల్లో తీవ్ర ఆవేదనకు దారి తీసింది. గ్రామస్తుల వివరాల ప్రకారం, రైతుల పొలాలకు నీరు చేరే వైపున డ్యామ్ పంట కాలువలు నిర్మించాల్సి ఉండగా, గుత్తేదారులు రోడ్డుకు దగ్గరగా ఉన్న కారణంగా మెటీరియల్ తేలికగా అందుబాటులో ఉండే ప్రాంతానికే నిర్మాణం మార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో గ్రామ పెద్దలు, గిరిజన రైతులు పలుమార్లు అధికారులు, కాంట్రాక్టర్లకు సమస్యను తెలియజేసినా ఎటువంటి స్పందన రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా, స్థానిక భౌగోళిక పరిస్థితులు, రైతుల అవసరాలు బాగా తెలిసిన స్థానిక కాంట్రాక్టర్లు అయితే ఇలా చేయరని, నర్సీపట్నం ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లు కావడం వల్ల గ్రామస్తుల మాట పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం, అనుమానాస్పద మౌనం రైతుల్లో అసహనానికి కారణమైంది. “మాకు నీళు రావడమే లక్ష్యం కానీ డ్యామ్ నిర్మిస్తున్నది ఎవరి కోసమో అర్థం కావడంలేదు” నిర్మాణం అవసరం లేని వైపున కాలువ గోడలు చేపట్టడంతో డ్యామ్ పూర్తయినా నీరు రైతుల పొలాలకు చేరే అవకాశం లేదని రైతులు చెబుతున్నారు.గ్రామ ప్రజలు చెక్‌డ్యామ్ దోవ మార్చి, అసలు ఉద్దేశాన్ని నిలబెట్టి, రైతులకు ఉపయోగపడే విధంగా మళ్లీ పనులు చేపట్టాలని మండల అధికారులను కోరుతున్నారు. రైతులకు ఉపయోగపడే వైపున మార్పులు చేసి కాలువలను తిరిగి నిర్మించడం వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని కావున రైతుల అభిలాషకు అనుగుణంగా పంట కాలువ నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్ద స్థానిక నాయకులు అడపా విష్ణుమూర్తి అధికారులను కోరారు.

ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రవేటికరణ చేసే ఆలోచన మానుకోవాలి

సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన

విశాలాంధ్ర- మక్కువ: మండల కేంద్రం లో పార్టీ వేసిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ,, ప్రభుత్వ వైద్య రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని జోడిస్తూ టిడిపి రాష్ట్ర క్యాబినెట్ చేసిన నిర్ణయాన్ని సిపిఐ (ఎమ్ ఎల్)రెడ్ స్టార్ మన్యం జిల్లా కమిటీ తరపున ఖండిస్తున్నామన్నారు, కేంద్ర బిజెపి ప్రభుత్వాలు నిర్ణయాల కనుగనుముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పాలన చేపడుతుందని,ఇది రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగాన్ని ప్రైవేటుకరించే ప్రక్రియ లో భాగంలోనే టిడిపి క్యాబినెట్ నిర్ణయం చేపట్టిందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి సామాన్య ప్రజలకు ప్రభుత్వం వైద్యాన్ని దూరం చేసిందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మోడీ నిర్ణయాలను వ్యతిరేకించి రాష్ట్ర ప్రజల నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని వెంటనే ప్రైవేటీకరన నిర్ణయాలు సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల నిర్మాణాన్ని నిర్వహణను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే చేపట్టాలని అన్నారు. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా వైద్య కళాశాలలో సీట్లు పెంచేందుకు జాతీయ వైద్య మండల పై ఒత్తిడి తేవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వైద్య కళాశాలలను పి పి పి విధానంలో చేపట్టేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ప్రజల ఆరోగ్యం ఆ హక్కును పరిరక్షించడంలో జవాబిదారితనంపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది అని అన్నారు. మరో వైపు ప్రైవేట్ వైద్య కళాశాలలో విచ్చలవిడిగా జరుగుతున్న అవినీతిని సిబిఐ ఇటీవల బహిర్గతం చేసి నేపథ్యంలో ప్రజా ప్రయోజనాలను కాపాడదానికి ఈ ప్రైవేటు ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలి అన్నారు. ఈ విషయంపై అనేక పర్యాయ జాతీయ రాష్ట్ర నిపుణులు, మేధావులు,ప్రజలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటుకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు, పార్టీ పరంగా మద్దతు ఇస్తున్నామన్నారు. వైద్య విద్య ప్రైవేటీకరణ వలన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్యవిద్య అందరి ద్రాక్షలా మారుతుందని అన్నారు. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ వైద్య కళాశాల నియంత్రణకు అప్పగించడం వలన ఫీజులు అధికమయ్యే ప్రమాదం ఉంది,జవాబిదారితనం తక్కువ. సేవ కంటే ఆదాయానికే ప్రధాన ప్రాధాన్యత ఇవ్వడంతో పేద విద్యార్థులకు వైద్య కోర్సులు, రోగులకు వైద్య మందడంలో అందుబాటులో ఉండదు అన్నారు. ప్రజా ప్రయోజనాలను కాపాడదానికి వైద్యం అందుబాటులోకి రావడానికి ప్రైవేటీకరణ ప్రతిపాదనలు తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ మన్యం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది, ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, శంకరరావు, ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ, గుంటూరు, బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లారంపచోడవరం నియోజకవర్గ మండలాలు అయిన కూనవరం వరరామచంద్రపురం ఎటపాక మండలాల ప్రయాణికులకు రాజధాని కి ఆర్టీసీ సర్వీసు లేక అనేక ఇబ్బందులు పడుకుంటూ వెళ్లి వచ్చే పరిస్థితి ఉన్నదని ముఖ్యంగా చదువు రీత్యా విద్యార్థులు వ్యాపారస్తులు రైతు సోదరులు తాము పండించిన పంటను విజయవాడ గుంటూరు మార్కెట్ కి తీసుకుని అమ్ముకొని రావాలంటే చాలా ఇబ్బందులు పడుకుంటూ వెళ్లి వచ్చే పరిస్థితి ఉన్నది. ఈ యొక్క మూడు మండలాల 160 గ్రామ ప్రజలు బస్సు సర్వీసు లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం భద్రాచలం వెళ్లి విజయవాడ గుంటూరు వెళ్లి రావాలంటే వారి పరిస్థితి చాలా దయనీయం పరిస్థితి గా ఉన్నది సిటిఎం వారి పరిధిలో 5 బస్సు డిపోలు నుంచి ఏదో ఒక డిపో నుండి విజయవాడ టు కూనవరం రేకపల్లి వరకు ఓన్లీ ఎక్స్ ప్రెస్ సర్వీస్ మాత్రమే ఉదయం ఒక సర్వీస్ సాయంత్రం ఒక సర్వీస్ రేఖపల్లి నుండి విజయవాడ వెళు టకు రెండు ఎక్స్ప్రెస్ సర్వీస్ బస్సులు ఏర్పాటు చేయగలరని, మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, వినతిపత్రంలో ఎమ్మెల్యే శిరీష దేవికివిన్నవించారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు , మామిడి రాజు, విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ చట్టాలపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-సాలూరు : పట్టణంలో స్థానిక వైటీసీ సెంటర్ లో మిషన్ వాత్సల్య కార్యక్రమం లో భాగంగా బాలల పరిరక్షణ చట్టాలపై అంగన్‌వాడీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మన్యం జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి వచ్చిన అధికారులు దత్తత ప్రక్రియ, బాల్యవివాహాలు, ఫోక్స్ యాక్ట్,మరియు మహిళల హక్కుల గూర్చి అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు.మాతృత్వం అనేది ఒకవరమని,దత్తత అందుకు మరో మార్గమని సూచించారు.అభాగ్యులైన 18 సంవత్సరాల లోపు బాల,బాలికలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న విషయాన్ని వివరించారు. ముఖ్యంగా బాలికల అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. అనాథ బాలలు,పాక్షిక అనాథలు,దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన బాలలు,బాల్యవివాహాలకు గురవుతున్నవారిని,బిక్షాటనకు పాల్పడుతున్న బాలలను సంరక్షించడం లో ప్రతీ ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలన్నారు.బాలల న్యాయ చట్టం, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం నిబంధనలు వివరించారు.శిక్షకులుగా పిఓ ఎన్ఐసి అరసవిల్లి నాయుడు,దత్తత విభాగం న్యాయ సలహాదారులు శ్రీధర్, కౌన్సిలర్ తవిటినాయుడు,వన్ స్టాప్ విభాగం నుండి ప్రవళిక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లోసిడిపిఓకోండ్రుమంగమ్మ,పర్యవేక్షకులుఅనూరాధ,ధనలక్ష్మి,లీలావతి, లక్ష్మి,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కురుపాం : విశాఖపట్నం వేదికగా డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగునున్న ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంప్లెక్స్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి గంగు నాయుడుతో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యమాల కిల్లా పారిశ్రామిక కేంద్రం అయినటువంటి విశాఖపట్నంలో డిసెంబర్ 31 జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్నాయన్నారు.. ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం కార్మికులను దగా చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు. మరొకవైపు నిత్యవసర వస్తువులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ మొదలైనటువంటి ధర నిరంతరం పెంచుతూ విద్య,వైద్యం పూర్తిగా వ్యాపారం చేశారని పార్వతీపురం మన్యం జిల్లా లో చెప్పుకుదగ్గ పరిశ్రమలు లేవు ఉన్న షుగర్ ఫ్యాక్టరీ సాలూరు జ్యూట్ ఫ్యాక్టరీ, మూతపడ్డాయి మన్యం జిల్లా నుండి వేలాది మంది పొట్ట చేత పట్టుకుని వలసల బోతున్నారని కాంటాక్ట్ కార్మికులు, స్కీం వర్కర్లు లను ప్రభుత్వ ఉద్యోగస్తులకు గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి , భవన కార్మికులు, ఆటో కార్మికుల, అసంఘటిరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని పోరాడుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కె. సీతారాం, మండింగ శ్రీను, పువ్వుల తిరుపతిరావు, సంగం నాయుడు, పాండు, అశోకు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే అన్నదాత ఆనందంగా ఉన్నప్పుడే దేశ ప్రజలు సంతోషంగా ఉండగలరని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని ప్రభుత్వానికే ప్రతి ధాన్యపు గింజలను విక్రయించాలనికోరారు మండలంలోని తాళ్ల బురిడీ గ్రామంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్లో రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వము రైతు సేవ కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు రైతుకు అవసరమైన గోనెలు, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. గతంలో రైతు పండించిన పంట ఎవరు కొనుగోలు చేస్తారో...? గిట్టుబాటు ధర ఎవరు ఇస్తారో...?తెలియక అన్నదాతలు వ్యవసాయం చేయని పరిస్థితిని జగన్ సర్కారు సృష్టించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక రైతన్నలు ఆనందంగా వ్యవసాయం చేసుకుంటున్నారని అన్నారు. ఎక్కడ కూడా రైతులకు బిల్లులు చెల్లింపులు జాప్యం జరగకుండా ఒక్కరోజు వ్యవధిలోనే అన్నదాత ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని అన్నారు. ధాన్యంలో రాళ్లు ఇతర కల్తీ లేకుండా అన్నదాత సరైన ధాన్యం ప్రభుత్వానికి ఇవ్వాలని ధాన్యంలో 17% కన్నా తక్కువ తేమ శాతం ఉంటే ఎటువంటి ఇబ్బందులు లేదని సివిల్ సప్లై పౌరసరఫరాల శాఖ పౌర సరఫరా శాఖ డిఎం శ్రీనివాస్ అన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రాల వద్ద సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటారని ఎక్కడా కూడా దళారులు నమ్మి మోసపోవద్దని వివరించారు. ఏ గ్రేట్ రకం కింటాల్ ధర 2389 రూపాయలు కాగా, సాధారణ రకం 2369 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వివరించారు. రైతు పండించిన ధాన్యం ఆయా రైతు సేవా కేంద్రాలకు వచ్చిన వెంటనే రైతుకు సంబంధించి బయోమెట్రిక్ లేదా ఓటీపీను తెలియపరిస్తే 24 గంటల్లో డబ్బులు కూడా జమవుతాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే తొలుత గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రధాన రహదారి మీదుగా నడుస్తూ ప్రజలతో మాట్లాడుతూ కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు .అనంతరం గ్రామంలో గల అమ్మవారి ఆలయం వద్ద జరిగిన కార్తీకమాస వనభోజన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి ప్రసాదాల పంచారు.ఈ కార్యక్రమంలో ఏవో అశోక్ తో పాటు సిఎస్టిటి కూటమి నాయకులు వెంకట నాయుడు, బోను చంటి ,గురజాన్ చంద్రమౌళి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో సప్త శక్తి సంగం

విశాలాంధ్ర-కురుపాం : స్థానిక విజ్ఞాన భారతి ప్రైమరీ పాఠశాల లో 'సప్తశక్తిసంగం' ఘనంగా నిర్వహించారు. 155 మంది మాతమూర్తుల సమక్షములో ఘనంగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంతో సప్త నారీ శక్తులు శ్రీ, వాక్కు, స్మృతి, మేధ, ధృతి, క్షమ, కీర్తి రూపంలో విద్యార్థులు విషధారణ భాషణ చేశారు.ఈసందర్భంగా డాక్టర్ ఎ.భాగ్యశ్రీ మాట్లాడుతూ నైతిక విలువలు, జీవన విలువలు, హిందు పండగలు విద్యార్దిదశనుంచే అలవాటు చేసుకోవాల్సిన లక్షణాలు ,ఉత్తమ ప్రణాలికతో విద్య మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు.. సమయోజకలు గౌరి పూర్ణమి ఆద్వర్య0లో కార్యక్రమం ప్రశ్నామంచలతో ఆసక్తికరంగా చేపట్టారు. బోటు స్వాతి ,గౌటారి సంతోషి విద్యార్థుల తల్లిదండ్రులు మరియ గ్రామస్తులు పాల్గొన్నారు.

సొసైటీ బ్యాంకులో బంగారం తాకట్టుకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి:రాజవొమ్మంగి సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ మంగళవారం కాకినాడలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డిసిసిబి) చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి కలిసి రాజవొమ్మంగి సొసైటీ ఆఫీసు నుండి రైతులు బంగారం తాకట్టుపై అప్పులు ఇచ్చే సదుపాయం కల్పించాలని,దానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని లిఖితపూర్వకంగా కోరినట్లు తెలిపారు,ఈ విషయం పై డిసిసిబి చైర్మన్ సానుకూలంగా స్పందించి,త్వరలోనే రాజవొమ్మంగి సొసైటీ లో గోల్డ్ లోన్ సదుపాయం,దానికి సంబందించిన నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

టిడిపి కార్యాలయానికి స్థలాన్ని కేటాయించండి

సబ్ కలెక్టర్ కువినతి పత్రాన్ని ఇచ్చిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి

విశాలాంధ్ర-పాలకొండ:పాలకొండ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణం కోసం 50 సెంట్లు స్థలాన్ని లీజు ప్రతిపాదికన స్థలాన్ని కేటాయించాలని మంగళవారం తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి సబ్ కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు,ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ కుమార్ తో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఈ ప్రాంతంలో టిడిపి కేంద్ర కార్యాలయం నిర్మాణం చేపడతామని 50 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని కోరారు,ఆమెతోపాటు టిడిపి నాయకులు గుమ్మడి సింహాద్రి సుమంత్ నాయుడు మజ్జి జయశంకర్ చొంగ శివానంద గండి రామినాయుడు గణేష్ ధనుంజయ బిడ్డిక జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

రాత్రి వేళల్లో హైవే పై వాహనాలు పార్కు చేస్తే కఠిన చర్యలు-రాజవొమ్మంగి ఎస్సై హెచ్చరిక

విశాలాంధ్ర రాజవొమ్మంగి:రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా జాతీయ రహదారి పై రాత్రి వేళల్లో వాహనాలు పార్కు చేస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం ఫైన్(ఈ చలనా)విధించి కఠిన చర్యలు చేపడతామని రాజవొమ్మంగి ఎస్సై శివ కుమార్ హెచ్చరించారు,వాహనాలను జాతీయ రహదారి పై పార్కు చేయడం వల్ల ఈ శీతాకాలం సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు జాతీయ రహదారి పై పార్కు చేసిన వాహనాలు ఒకటి రెండు సార్లు ఫైన్ విధించి,మూడవసారి మాత్రం రాత్రి వేళల్లో పార్కింగ్ లోనే ఉంటే వాహనాలు సీజ్ చేస్తామని చెప్పారు.

కనీస మౌలిక సదుపాయాల కల్పన కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు

విశాలాంధ్ర-చింతపల్లి : గిరి గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు. బెన్నవరం పంచాయితీ కట్టువీధి గ్రామంలో జల జీవన్ మిసన్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకు ను ఆ పంచాయతీ సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ అధ్వరంలో ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా కట్టు వీధి గ్రామస్తులు సర్పంచ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ ను సర్పంచ్ సన్యాసమ్మ, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు పూజారి నారాయణమూర్తి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రక్షిత త్రాగునీరు, రహదారి కల్పనలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఓటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మారిగల చంటిబాబు, పూజారి నాగేశ్వరరావు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, పీసా కమిటీ ఉపాధ్యక్షులు ఉల్లి రమణ, మర్రి సాంబశివరావు, డిప్పల రాజు, ముప్పల సత్తిబాబు, ముప్పల రాంబాబు, సతీష్, యోసేపు, జీవన్, నవీన్ పాలికి చిన్నారావు, తామర్ల రమేష్, సులభం సతీష్, హెూనాక్ శోభ, నూకరాజు, జే రాజేంద్ర, గుత్తేదారుడు రవి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సిమెంటు రహదారి నిర్మాణ పనులను గిరి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

బలపం సర్పంచ్ రమేష్ నాయుడు ఎంపీటీసీ మచ్చమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి: సిమెంటు రహదారి నిర్మాణ పనులను గిరి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులనుంచి పంచాయతీలోని ఎగవలసపల్లి గ్రామం లోని అనుగూరు నీలకంఠం ఇంటి వరకు సుమారు 45 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణ పనులకు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు బచ్చల మచ్చమ్మ, వైకాపా నాయకుడు బాబురావు దంపతులతో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మారుమూల పంచాయతీ అయినప్పటికీ బలపం పంచాయితీలోని గ్రామాలలో సిమెంటు రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ లు చేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సిమెంటు రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు గ్రామస్తులు సహకరించాలని, అదేవిధంగా పూర్తయిన సిమెంటు రహదారులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు అనుగురు విజయ లక్ష్మి, గ్రామస్తులు అనుగురు నీలకంఠం, ఆనందరావు, లక్ష్మి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అవగాహన

రోగ క్రిమినాశక మందుల వినియోగంలో మార్గదర్శకాలు అనుసరించాలి
డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) యాంటీ బయోటిక్స్ మందులకు స్పందించకుండా వాటి సామర్థ్యాన్ని నిర్వీర్యం చేస్తూ అంటువ్యాధుల చికిత్సను మరింత కష్టతరం చేస్తున్నదని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. వరల్డ్ యాంటీ మైక్రోబియల్ అవగాహన వారోత్సవం సందర్భంగా ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో డిఎంహెచ్ఓ పాల్గొని ఎఎంఆర్ పై అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. సరైన సూచనలు,నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారం యాంటీబయాటిక్స్ వాడకం వల్ల రోగకారక సూక్ష్మజీవులపై ఆ మందుల ప్రభావం క్రమేణా తగ్గి నిష్ఫలమౌతాయని అన్నారు. ఇలా కొనసాగితే రోగుల ఆరోగ్య భద్రతకు గణనీయమైన ముప్పు వాటిల్లుతుందని ఈ సవాలును ఎదుర్కోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. యాంటీ బయోటిక్స్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అందరూ భాగస్వాములు కావాలన్నారు. నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించకుండా, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒక స్థాయి మించి యాంటీ బయోటిక్స్ వాడకంపై నియంత్రణ ఉండాలన్నారు. అనంతరం ఎఎంఆర్ కు సంబంధించి వర్తమానాన్ని కాపాడుకోండి - భవిష్యత్తుని భద్రపర్చుకోండి స్లోగన్స్ నినదించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా వై. విజయ్ మోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. విజయపార్వతి, ప్రోగ్రాం అధికారులు డా. టి. జగన్మోహనరావు, డా. రఘుకుమార్, డా. కౌశిక్, వై. మణి, సూపరింటెండెంట్ కామేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 జిల్లా స్థాయి బాల బాలికల క్రీడా ఎంపికలను ప్రభుత్వ విప్ ప్రారంభం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో మంగళవారం నాడు హెచ్ గ్రౌండ్ క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, జిల్లా స్థాయి బాలబాలికల వాలీబాల్ క్రీడా ఎంపికలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే గారు రిబ్బన్ కట్ చేసి, వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడా ఎంపికలను ప్రారంభించారు. బాల బాలికలు స్నేహపూర్వకంగా ఎంపికలో పాల్గొనాలని అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. అండర్ 14 బాల బాలికలకు ఈనెల 18వ తేదీన వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేయనున్నామని వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని నాలుగు డివిజన్లు(విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, చీపురుపల్లి)లో గల పాఠశాలల నుండి బాల బాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన జట్లు గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఎంఈఓ-2 భీముడు, తహసిల్దార్ శేఖరం, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, బిజెపి మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కె నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి పి చంద్రమోహన్, పార్వతీపురం డివిజన్ ఇంచార్జ్ వైకుంఠరావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు వాసుదేవరావు, కురుపాం నియోజకవర్గ గేమ్స్ ఇంచార్జ్ మాధవరావు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ మాధవరావు, సురేష్, గిరి, మురళి, నాయకులు దామోదర్ రావు, రాజు, భాస్కర్ రావు, రామారావు, చిన్న, రాజేష్, రాజు, జయంత్, రామారావు, కామేష్, సురేష్, బాలు, దొరబాబు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మండల గిరిజన ఉద్యోగుల సంఘ కార్యవర్గం ఏకగ్రీవం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచల రామకృష్ణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాగిన పూర్ణచంద్రరావు,మండల పూర్వ అధ్యక్షులు ముర్ల వెంకటరమణ మరియు సంఘ పెద్దలు ముక్కలి కామేశ్వరరావుల ఆధ్వర్యంలో మంగళవారం మండల గిరిజన ఉద్యోగ సంఘ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యులందరూ మండల గౌరవ అధ్యక్షులుగా శ్రీ పాతును రామరాజు, మండల అధ్యక్షులుగా దొండా వెంకట కాళేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చెర్రెకి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కొర్ర మల్లేశ్వరరావు,సంయుక్త కార్యదర్శి మర్రి సత్యనారాయణ మరియు కోశాధికారి రెడ్డి వెంకటేశ్వర్లులను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సంపూర్ణ కార్యవర్గాన్ని అన్ని శాఖల సమన్వయంతో అతి త్వరలోనే ప్రకటిస్తామని, మండల ఉద్యోగ ఉపాధ్యాయ మేలు కై సర్వదా కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలియపరచారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వివిధ శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంగళరాయసాగర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

వెంగళరాయ సాగర్‌లో 3.96 లక్షల ఫింగర్లింగ్ చేప పిల్లలు విడుదల కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : వెంగళరాయ సాగర్ జలాశయంలో మంగళవారం మత్స్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో 3.96 లక్షల ఫింగర్లింగ్ 80 మి.మీ చేప పిల్లలను మంత్రి సంధ్యారాణి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంగళరాయ సాగర్ జలాశయం పరిసరాలలో సుందరీకరణ పనులు చేపట్టి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జలాశయం పరిసర ప్రాంతాలు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉన్నాయన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు వీలుగా అన్ని రకాల వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంతంలో మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. గత ఏడాది 34 లక్షల చేప పిల్లలను విడుదల చేసి, మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఉపాధి కల్పించిందన్నారు. మోటారు సైకిళ్ళు,చేపల నిల్వలకు ఐస్ బాక్స్‌లు, వలలను సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులు కోసం అనేక పథకాలను రాయితీతో అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం లో మత్స్యకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. అన్నంరాజువలస మరియు సమీపంలో ఉన్న 13 గిరిజన గ్రామాలకు చెందిన 411 మత్స్యకార కుటుంబాలు చేపల వేటను ఆధారంగా చేసుకొని జీవిస్తున్నారన్నారు. సబ్‌కలెక్టర్ వైశాలి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. డిఎఫ్ఓ సంతోష్‌కుమార్,ఎఫ్‌డిఓ శ్రీదేవి మాట్లాడుతూ వారి జీవనాధారం మెరుగు పరుచుకునేందుకు వీలుగా ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం కింద పూర్తి స్థాయి రాయితీతో చేప పిల్లలను ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు తెలిపారు. విజయనగరం జిల్లాలో ప్రభుత్వ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం నుండి తీసుకు వచ్చిన చేప పిల్లలను విడుదల చేశామన్నారు. ఈ చేప పిల్లలు వాటికి లభించిన ఆహార పదార్థాలను బట్టి 6-8 మాసాలలో కేజీ,కేజీన్నర వరకు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు సాలూరు,మక్కువ మండలాల పార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్, గుళ్ళ వేణు గోపాల్,పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి,ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి,ఎమ్మార్వో నీలకంఠరావు, మత్స్యకారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కాఫీ ఎండి హామీతో కాఫీ కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

నేటి నుండి విధుల్లోకి చేరిన కాఫీ కార్మికులు, హెల్పర్లు.

విశాలాంధ్ర-చింతపల్లి : గడచిన 12 రోజులుగా కాఫీ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల సాధనకై చేస్తున్న సమ్మెను కాఫీ ఎండి హామీతో తాత్కాలికంగా విరమించడం జరిగిందని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. మండలంలోని వంగసార కాఫీ కార్మికుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 17వ తేదీన సోమవారం కాఫీ కార్మికులు, హెల్పర్లతో కలిసి రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లిన బృందం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహ రావును కలిసి కాఫీ తోటల విభాగం మేనేజింగ్ డైరెక్టర్, వైస్‌చైర్మన్ డాక్టర్ ఎస్ ఎస్ శ్రీధర్‌లతో మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో సమావేశం కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గడచిన 12 రోజులుగా కాఫీ కార్మికుల సమస్యలపై జరుగుతున్న సమ్మెను గురించి అధికారులతో యూనియన్ నాయకులు ప్రస్తావించడం జరిగిందన్నారు. సమస్యలపై కాఫీ కార్మికులు సమ్మె చేస్తున్న విషయం తమకు తెలియదన్నట్లు ఎండి చెప్పారన్నారు. ఈ సందర్భంగా కాఫీ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని యూనియన్ నాయకులు ఎండీకి అందజేశారన్నారు. అక్టోబర్ 10న కార్మికుల సమస్యలపై కూడిన 10 కోర్కెల సమ్మె వినతిని సంబంధిత డివిజన్ మేనేజర్ల ద్వారా యాజమాన్యానికి అందించామని సమ్మె నోటీసు ఇచ్చి 20రోజులైనా స్పందించని పక్షంలో నవంబర్ 6వ తేదీ నుంచి కాఫీ కార్మికులు సమ్మెకు చేస్తున్నప్పటికీ యాజమాన్యానికి తెలిసి నవంబర్ 10న చర్చలకు ఆహ్వానించడం జరిగిందని, అప్పటికే సమ్మె జరుగుతున్న నేపథ్యంలో 10వ తేదీన జరిగిన చర్చల్లో గత అగ్రిమెంట్లో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏ ఒక్క హామీ నిర్దిష్టంగా అమలు చేయకపోవడంతో కాఫీ కార్మిక సంఘం సిఐటియు యూనియన్‌గా చర్చలను బహిష్కరించి సమ్మె కొనసాగిస్తున్నామని, సమ్మె నోటీసు ఇవ్వకుండా డిమాండ్లు రూపొందించకుండా మరో ప్రత్యర్థి సంఘాన్ని తెరమీదకు తీసుకువచ్చి తాము పెట్టిన డిమాండ్లను చూస్తాం, చేస్తాం, అధికారులకు నివేదిక పంపిస్తాం, అనే ధోరణిలో మాట్లాడడం ప్రత్యర్థి సంఘంతో ఒప్పందం చేసుకున్నారని అన్నారు. కాఫీ కార్మిక సంఘం సిఐటియుగా ఎక్కడ అంగీకారం తెలియజేయలేదని గత ఏడాది జరిగిన అగ్రిమెంట్ కాపీని మేనేజింగ్ డైరెక్టర్‌కు యూనియన్ ప్రతినిధులు చూపించారన్నారు. కాఫీ కార్మికులు పెట్టిన డిమాండ్లను క్షుణ్ణంగా ఎండి పరిశీలించారన్నారు. యూనియన్ ప్రతినిధి వర్గం చెప్పిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని పరిష్కారం చేయడానికి తగు సమయం ఇవ్వాలని యూనియన్ ప్రతినిధులను కోరడంతో కాఫీ కార్మికులకు రోజువారి వేతనం, పండ్ల సేకరణ ధరలపై ప్రస్తావించి యూనియన్ ప్రతినిధులు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకూలి 500కి తక్కువ కాకుండా ఇవ్వాలని, కాఫీ పండ్ల సేకరణలో ఈ రోజుకూలినే అమలుచేయాలని కోరారన్నారు. కింద స్థాయి సిబ్బందిని నియమించకుండా తోటల సంరక్షణ ఎలా అన్నారు. గడిచిన 20 ఏళ్లలో ప్రతి ఎస్టేట్ కి ఒక ఏపీసి, ఒక పిసి, ఒక అసిస్టెంట్ మేనేజర్ ఇలా ఉండేవారని, ప్రస్తుతానికి రోజు కూలీలతో సంస్థ నడుస్తుందని యూనియన్ ప్రతినిధులు తెలియజేశారు. ప్లాంటేషన్ కండక్టర్ తప్పకుండా చేపడతామని సాధ్యా సాధ్యాలను తెలుసుకొని పరిష్కారం చేయుటకు తమ వంతు ప్రయత్నం చేస్తానని ఎండి తెలియజేశారన్నారు. గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు, తోటలలో ప్రమాదం జరిగి మరణిస్తే, రెండు లక్షలు ఇస్తామన్నది, ఐదు లక్షల పెంచడం జరిగిందని సంస్థ ఎండి తెలియజేశారన్నారు. పర్మినెంట్ కార్మికులకు క్వార్టర్స్ మరమ్మతులకు త్వరలోనే బడ్జెట్ రిలీజ్ చేస్తామన్నారు. ఈనెల 30వ తేదీ లోపు ఒకసారి కార్మికులతో

చింతపల్లి డివిజనల్ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ తో కాఫీ కార్మికులు సమావేశం కావాలని చెప్పి యూనియన్ ప్రతినిధులు కోరగా తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని ఈ సమస్యలన్నీ సంబంధిత అధికారులతో చర్చించి మీ దగ్గరకు వస్తానని హామీ ఇచ్చారని, అందుకే తాత్కాలికంగా సమ్మె వాయిదా వేసి పనుల్లో చేరుతున్నట్టు తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ పర్యటన తర్వాత మళ్లీ సమ్మెలోకి వెళ్లడానికి వెనకాడ బొమ్మని తేల్చి చెప్పినట్టు యూనియన్ ప్రతినిధులు చెప్పడం జరిగిందన్నారు. సమ్మె చేస్తున్న ప్లాంటేషన్ కండక్టర్లను కొన్నిచోట్ల నోటీసులు ఇస్తున్నారని ఈ విషయంపై కూడా ఎండి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్ని సమస్యలు సద్దుమనుగు తాయనీ, సమ్మె విరమించి విధుల్లోకి చేరాలని ఎండి కోరడం జరిగిందన్నారు. ఎండి వద్దకు అమరావతి వెళ్లిన వారిలో, కాఫీ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లింగేరి సుందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోరి వెంకటగిరి, వెంకటేష్, పార్టీ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఎన్ కనకవల్లి, కాంతమ్మ, నాయుడు, కాంతారావు, బాలకృష్ణ, పాపారావు, ఉదయ్ కుమార్, తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా 12 రోజుల సమ్మె తాత్కాలికంగా విరమించి కాఫీ తోట యార్డు, నర్సరీ పనుల్లోకి కాఫీ కార్మికులు సంస్థ రక్షణ కోసం వెళుతున్నట్లు, ఈ నెల 30వ తేదీ లోపు కాఫీ కార్మికులతో ఎండి చర్చలకు రాకపోతే మళ్లీ సమ్మెను కొనసాగించేందుకు ఆడేది లేదని చింతపల్లి డివిజనల్ పరిధి వంగసార కాఫీ తోటలో కార్మికులను ఉద్దేశించి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, కార్మికుల సమక్షంలో ప్రకటించారు.

గిరి గ్రామాలకు చెక్ డాం నిర్మాణంతో ఘరానా మోసం

- రైతులకు అవసరం లేని వైపు నిర్మించి సొమ్ము చేసుకున్న గుత్తేదారుడు
- చలించని ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని జర్రెల నిట్ట మామిడిపాలెం గ్రామ పరిధిలో చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణంలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతులకు నీరందేలా ఉండాల్సిన చెక్‌డ్యామ్ కాలువను అసలు అవసరం లేని వైపుకు మళ్లించడం రైతుల్లో తీవ్ర ఆవేదనకు దారి తీసింది. గ్రామస్తుల వివరాల ప్రకారం,రైతుల పొలాలకు నీరు చేరే వైపున డ్యామ్ పంట కాలువలు నిర్మించాల్సి ఉండగా,గుత్తేదారులు రోడ్డుకు దగ్గరగా ఉన్న కారణంగా మెటీరియల్ తేలికగా అందుబాటులో ఉండే ప్రాంతానికే నిర్మాణం మార్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో గ్రామ పెద్దలు, గిరిజన రైతులు పలుమార్లు అధికారులు,కాంట్రాక్టర్లకు సమస్యను తెలియజేసినా ఎటువంటి స్పందన రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా, స్థానిక భౌగోళిక పరిస్థితులు, రైతుల అవసరాలు బాగా తెలిసిన స్థానిక కాంట్రాక్టర్లు అయితే ఇలా చేయరని, నర్సీపట్నం ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్లు కావడం వల్ల గ్రామస్తుల మాట పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై సంబంధిత ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం, అనుమానాస్పద మౌనం రైతుల్లో అసహనానికి కారణమైంది. "మాకు నీళ్లు రావడమే లక్ష్యం%ొ% కానీ డ్యామ్ నిర్మిస్తున్నది ఎవరి కోసమో అర్థం కావడంలేదు" నిర్మాణం అవసరం లేని వైపున కాలువ గోడలు చేపట్టడంతో డ్యామ్ పూర్తయినా నీరు రైతుల పొలాలకు చేరే అవకాశం లేదని రైతులు చెబుతున్నారు. గ్రామ ప్రజలు చెక్‌డ్యామ్ దోవ మార్చి, అసలు ఉద్దేశాన్ని నిలబెట్టి, రైతులకు ఉపయోగపడే విధంగా మళ్లీ పనులు చేపట్టాలని మండల అధికారులను కోరుతున్నారు. రైతులకు ఉపయోగపడే వైపున మార్పులు చేసి కాలువలను తిరిగి నిర్మించడం వల్ల రైతులకు ప్రయోజనం ఉంటుందని కావున రైతుల అభిలాషకు అనుగుణంగా పంట కాలువ నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్ద స్థానిక నాయకులు అడపా విష్ణుమూర్తి అధికారులను కోరారు.

బాధిత కుటుంబాలను ప్రముఖులు పరామర్శ

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేల పంచాయితీ కుమారిపుట్టు గ్రామంలో నెల రోజుల వ్యవధిలో ఐదుగురు శిశువులు మరణించిన విషయం తెలిసిందే. మంగళవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆంధ్రరాష్ట్ర ఎస్టిసెల్ మహిళా అధ్యక్షురాలు మాజి పాడేరు ఎంఎల్ఏ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కుమారిపుట్టు గ్రామంలో చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే శిశు మరణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే హెల్త్ ఎమర్జెన్సీలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వంలో పేదల ప్రాణాలకు రక్షణ లేదని విమర్శించారు నెల రోజుల వ్యవధిలో ఐదు గురు అభం శుభం తెలియని గిరిజన శిశువులు మరణించిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడం చాల బాధాకరమని ఆసుపత్రికి తీసుకొని వెళ్ళినా సరైన వైద్యం అందించకపోవటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి శిశు మరణాలపై సుదీర్ఘంగా దర్యాప్తు చేసి శిశు మరణాలను నిర్మూలించాలని ప్రభుత్వానికి కోరారు. చలి కాలంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం వలన గిరిజన ప్రాంతంలో ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఈ సమయంలో గిరిజనుల ఆరోగ్యపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు కుమారిపుట్టు గ్రామస్థులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీ ఛైర్పర్సన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న శిశువులకు పరామర్శించిన తర్వాత వివిధ పత్రికలోవార్త కథనాలు వస్తేగాని మా గ్రామంలో వైద్యులు అధికారులు వచ్చారని ఇంత నిర్లక్ష్యంగా ఉంటే మా ఆరోగ్యానికి భరోసా ఏలా కల్పిస్తారని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు రెడ్డి వైసీపీ అల్లూరి జిల్లా జేసీఎస్ కన్వీనర్ అరభిర జగబంధు వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి పాంగి పులిరాజు గారు మరియు సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు మరియు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, ఆర్ఓఆర్, మ్యుటేషన్స్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ?అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఆధార్ నంబర్‌లను సరిచేసి, వెంటనే అనుమతి కొరకు మండల వ్యవసాయ అధికారుల లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న భూ తగాదాలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించే విధంగా మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి. పరిష్కారం కాని సమస్యలను సివిల్ కోర్టు ద్వారా పరిష్కరించే దిశగా ముందుకు సాగాలన్నారు. చౌక ధరల దుకాణాలను నిరంతరం సందర్శించి, పంపిణీ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. అలాగే, పెండింగ్‌లో ఉన్న ఈ-కేవైసీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సరుకులు తీసుకోలేని వారికి వాటిని ఇంటి వద్దకే అందించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ-స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని, చనిపోయిన సభ్యులను కార్డుల నుండి తొలగించి, అర్హత ఉన్నవారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని సూచించారు. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, కొత్త దరఖాస్తులకు అనుగుణంగా లేఅవుట్‌లు తయారుచేసి, మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. జీఓఎంఎస్ నెం. 23 ప్రకారం మూడు సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మించడానికి అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. నీటి పన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్ యాప్‌లో ఓటర్లను పోలింగ్ కేంద్రముతో మ్యాపింగ్ చేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ఐటిడిఏ పిఓ స్మరణ్ రాజ్, చింతూరు ఇంచార్జ్ ఐటిడిఏ పిఓ శుభం నొక్వాల్ పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం: వ్యసనాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం అని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని సమూలంగా అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నశముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని పురస్కరించుకుని, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌర జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ వ్యసనాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమని అన్నారు.

దేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి, భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అని, ఈరోజుల్లో దళితకుటుంబాలన్నీ ఆనందంగా ఉన్నాయంటే దానికి ప్రత్యేక కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమేనని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని నిడగల్లు గ్రామంలో కరుణగిరియూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనచేతులమీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పులు, వాయిద్యాలు, మేళతాలాలతో, పటాస్ సామాగ్రితో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానీయులని, ఆయన పోరాటఫలితంగానే మనకు రాజ్యాంగం వచ్చిందన్నారు. జై భీమ్ అంటూ ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచంలో అంబేద్కర్ చదివిన డిగ్రీలు ఎవరూ చదవ లేదని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు మనసులో ఉంచుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారికే ఓటు వేయాలని, ఆదిశగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ప్రతీ దళితుని ఇంటిలో అంబేద్కర్ ఫోటో తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అన్ని రంగాలలో దళితులు అభివృద్ధి చెందడానికి ఆయనే ప్రధాన కారణమన్నారు. రాజ్యాంగ నిర్మాత అధ్యక్షునిగా అంబేద్కర్ మేధాతనాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కరుణగిరి యూత్ ఎమ్మెల్యే విజయ్ చంద్రను ఘనంగా సత్కరించారు. గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని టీడీపీ నేత గాజాపు శ్రీనివాసరావు తనతల్లిదండ్రులు గాజాపు నీలంనాయుడు, నీలమ్మల జ్ఞాపకార్థం ఎస్సీకాలనీలో ఏర్పాటు చేయడంపట్ల ఎమ్మెల్యే గాజాపు శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో టిడిపి కీలకనేత గాజాపు శ్రీనివాసరావు, సర్పంచ్ ఆరుద్రమ్మ, వైస్ ఎంపీపీ టి. సూర్యనారాయణ, పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, ఉప సర్పంచ్ బర్ల సింహాచలం నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ కర్రి రామకృష్ణ, టీడీపీ నేతలు పరువాడ తిరుపతిరావు, గంట శ్రీను, మరడాన శివున్నాయుడు, శనపతి రాజుపాత్రుడు, బర్ల తిరుపతినాయుడు, గాజాపు వెంకటనాయుడు, కరుణగిరి యూత్, కళ్యాణ బలరాం, గరికయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలిసి పని చేయండి... పార్టీని బలపరచండి

కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసి పని చేసే పార్టీను మరింత బలపరచాలని రానున్న స్థానిక ఎన్నికల్లో విజయకేతనాన్ని ఎగురవేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. మండలంలోని వెంకంపేట గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో ఆయన సమీక్ష నిర్వహించారు. గ్రామంలోని తెదేపా కార్యకర్తలంతా కలసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. నాయకులకు కార్యకర్తలకు మధ్య చిన్న చిన్న విభేదాలు ఉంటే వాటి అన్నింటిని పక్కనపెట్టి పెద్ద మనసుతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు పాటు పడుతున్నారని, ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలతో ముందుండి పార్టీ ని నడిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి ,మండల టిడిపి నాయకులు, వెంకంపేట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-అరకులోయ: ప్రస్తుత సాంకేతిక యుగములో సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోయాయని వీటిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి,సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు ఉన్నారు. మంగళవారం మండలంలోని కొత్త బల్లుగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సాంకేతిక ప్రపంచంలో ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ మోసాలు పెరిగిపోతూ వస్తున్నాయని దీనిపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా సెల్ ఫోన్లు వినియోగించేవారు మోసపూరిత యాప్లపై అప్రమత్తంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. సైబర్ క్రైమ్ నేరస్తులు తమ మోసాన్ని బట్టబయలు చేయకుండా ప్రజలను ఊబిలోకి దించడానికి అనేక రకాలుగా ప్రయత్నిస్తు టెక్స్ట్,వాట్సాప్ లకు అనేక మెసేజ్లు పంపిస్తూ ఉంటారని వీటిపై మాత్రం చాలా అప్రమత్తంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగమన్నారు. కళాశాలలో,పాఠశాలల్లో పోలీస్ శాఖ ఎందుకు అవగాహన,చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుందంటే విద్యార్థులు సెలవులలో తమ గ్రామాలకు వెళ్ళినప్పుడు తల్లిదండ్రులను, గ్రామస్తులను చైతన్య పరుస్తారని అందుకే పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా యువత గంజాయి, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సీఐ,ఎస్సై విజ్ఞప్తి చేశారు. గంజాయి, మాదకద్రవ్యాల రవాణా వలన యువత భవిష్యత్తు అంధకారమయం అవుతుందని వారు విచారం వ్యక్తం చేశారు. యువతి యువకులు నేడు మంచి భవిష్యత్తు కోసం తపన పడాలి తప్ప ఇతర వ్యసనాలకు బానిస కాకూడదని వారు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పిల్లల భవిష్యత్తుపై సంకల్పంతో చదివిస్తున్నారని వారి నమ్మకం, సంకల్పం నిలబెట్టడం కోసమే యువతి యువకులు ముందుకు సాగాలని వారు విజ్ఞప్తి చేశారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని భవిష్యత్తుని నాశనం చేసుకుంటే తల్లిదండ్రులు అనేక ఆవేదన గురై కన్నీటి పర్యంతం అవుతారని వారిని సంతోషం గా నిలపడం కోసం గంజాయి, మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ వంటి నేరాలకు దూరంగా ఉండాలని వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.పద్మ,డిప్యూటీ వార్డెన్ లక్ష్మి,పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో పేరిట నషా ముక్త అభియాన్ అవగాహన సదస్సు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈగల్ బృందం

విశాలాంధ్ర-చింతపల్లి : నషా ముక్త భారత్ అభియాన్ ఐదేళు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈగల్ చీఫ్ ఆర్కే రవికృష్ణ, ఈగల్ ఎస్పీ ఎం మహేశ్వర రాజు కే నాగేష్ బాబుల ఆదేశాల మేరకు ఈగల్ బృందం మంగళవారం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంపై స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవలి కాలంలో విద్యార్థులు డ్రగ్స్ భారీన పడటానికి గల కారణలను, వాటి భారీన పడితే కలిగే నష్టాలను, డ్రగ్స్ అలవాటు పడకుండా ఉండటానికి పాటించవలసిన నియమాలను విద్యార్థులకు ఈ సందర్భంగా వారు వివరించారు. ఎన్ డి పి ఎస్.చట్టంలోని నేరాలను, వాటి శిక్షలను వివరించారు. ఈ సందర్భంగా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ను విద్యార్థుల చేత పలికించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ గురించి వివరించారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు.విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడంతోపాటు, "డ్రగ్స్ వద్దు బ్రో " నినాదాన్ని పలికించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఆర్ ఎస్ ఐ ఆర్. శ్రీరామమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఎలిషా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి తో పాటు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ్రమ విద్యాలయాల్లో ఆహార పదార్థాలు విషతుల్యం కావడం ఆందోళనకరం

- ఆశ్రమ వసతి గృహాలలో మెనూ గతం కన్నా మిన్న
- సదుపాయాల లేమి, పెరిగిన విద్యార్థుల సంఖ్య వలననే సమస్యలు
- అభిప్రాయం వ్యక్తం చేసిన భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు రాజబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : ఆశ్రమ వసతి గృహ విద్యాలయాలలో రోజుకోకచోట ఆహార పదార్థాలు విష (ఫుడ్ పాయిజన్) తుల్యం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆసుపత్రుల పాలు కావడం ఆవేదనకు గురి చేస్తుందని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. మన్యంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఈ మధ్య కాలంలో ఆహార పదార్థాల విష (ఫుడ్ పాయిజనింగ్) తుల్యత కారణంగా విద్యార్థులు ఆసుపత్రుల పాలు కావడం బాధకరమని, రాష్ట్రంలో కురుపాం సంఘటన తర్వాత వరుసగా రెండు, మూడు రోజులకోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావడం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, అధికారులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. వాస్తవానికి గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలలో గతం కంటే ప్రస్తుతం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికి, ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలకు ఆశ్రమ వసతిగృహ నిర్వాహకులతో పాటు ఉపాధ్యాయులకు, సంబంధిత అధికారులకు తీరని వ్యథ గా మారుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలలో అటు భవనాలు, ఇటు మరుగుదొడ్లు అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ మెనూ మాత్రం ఆశాజనకంగా ఉంటుందన్నారు. అయినప్పటికీ ఉడికీ, ఉడకని ఆహారపదార్థాలు పెట్టడం వలన విద్యార్థులు అజీర్తికి గురవుతున్నారేమోనని తాను అభిప్రాయపడుతున్నా నన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ప్రేమతో బయట దొరికే తినుబండరాలతో పాటు మాంసం, చేపల కూరలు లాంటివి ఇంట్లో వండి హాస్టల్లోకి తీసుకెళ్లి పెట్టడం కూడా కొన్ని సందర్భాలలో కారణం అవుతుందని, ఏది ఏమైనా చిన్న చిన్న పిల్లలు హాస్టల్లో ఇలా ఫుడ్ పాయిజన్ కారణంగానో లేక వేరే కారణంగానో ఆసుపత్రుల పాలు కావడం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఈవిషయంలో అటు అధికారులు, ఇటు తల్లిదండ్రులు ఆలోచించాలని, వంటావార్పు విషయంలో వసతిగృహ నిర్వాహకులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతి గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతిగృహానికి ప్రత్యేకంగా ఒక ఆరోగ్య సహాయకుని నియమించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదే క్రమంలో సంబంధిత ఉన్నతాధికారులు, (హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్స్) వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, వసతిగృహ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో ఇటువంటి సమస్యలు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

పలు గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శిశువుల మృతిపై విచారణ

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి దారెల పంచాయితీ పరిధి కుమ్మరిపుట్టు, తలింబ, చీకుచింత గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.కృష్ణమూర్తి సందర్శించి ఇంటింటికి వెళ్లి ఇటీవల మృతిచెందిన శిశువుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి విచారణ జరిపారు. ఐదుగురు శిశువుల మరణానికి గల కారణాలను ప్రత్యేక వైద్య బృందం ద్వార సేకరించి పూర్తి వివరాలని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు తెలిపారు. గ్రామాలలో చిన్నారులు అనారోగ్యంతో బాదపడుతూ వైద్యం అందక మరణిస్తే సహించేది లేదని అన్నారు. గ్రామ స్థాయిలోనే రోగులను గుర్తించి చికిత్సలు అందించాలని లేదా వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మెరుగైన వైద్యం కొరకు ఇతర ఉన్నతాసుపత్రులకు తరలించి చికిత్సలు జరిపించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ఇంటింటి సందర్శనలు నిర్వహించే క్షేత్ర స్థాయి సిబ్బంది, పర్యవేక్షణ సిబ్బంది అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని విధినిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పి.హెచ్.సి పరిధి వైద్య సిబ్బందితో టీమ్ లను ఏర్పాటుచేసి దారెల పంచాయితీ పరిధి గ్రామాలలో వారం రోజుల పాటు వైద్య శిభిరాలను నిర్వహించాలని వైద్యాధికారికి ఆదేశించడం జరిగిందన్నారు. కుమ్మరిపుట్టు, తలింబ, చీకుచింత గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఇంటింటికి వెళ్లి అందుబాటులో ఉన్న బాలింతలను, చిన్నారులను, గర్భిణిలను పరిశీలించారు వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శీతాకాలంలో న్యుమోనియా వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశువులకు చలి గాలులలో తిప్పరాదని, శరీరం మొత్తం గుడ్డలతో కప్పి ఉంచాలని, అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే సమీప ఆసుపత్రి వైద్యాదికారులను సంప్రదించాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని పరిశీలించఢం జరిగింది. వైద్యం కొరకు వచ్చిన రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించడం జరిగింది. పి.హెచ్.సి పరిధి గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనలు, అందిస్తున్న వైద్య సేవల గూర్చి వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలోని కాన్పునకు సిద్ధంగా ఉన్న గర్భిణి స్త్రీలను వారం రోజులముందుగా గర్భిణి స్త్రీల వసతి గృహంనకు తరలించి సుఖప్రసవాలు జరుగునట్టు చర్యలు తీసుకోవాలని ఆన్నారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవాలు అధికంగా జరిపించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి, పౌష్టికాహారం గూర్చి ముమ్మరంగా అవగాహన కలిపించాలని అన్నారు. శీతాకాలంలో న్యుమోనియా వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉన్నందున క్షేత్ర స్థాయి సిబ్బంది గ్రామ స్థాయిలో అవగాహన కలిపించాలని ఆదేశించారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు మలేరియా, డయేరియా, టైఫాయిడ్ ఇతర వ్యాధులకు సంబంధించిన అత్యవసర మందులను, వ్యాధినిరోధక వ్యాక్సిన్ లు ముందస్తు ఇండేంట్లను పంపి సరిపడా మందులను రప్పించి ఉంచుకోవాలని ఫార్మసిస్ట్ కు సూచించరు అన్ని రికార్డులను పరిశీలించారు పి.హెచ్.సి వైద్యాధికారి శ్యాంప్రసాద్ మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

సార్... మా రోడ్డు వెయ్యరూ...

అద్వాన్నంగా మారిన రోడ్డు పై అవస్థలెన్నో

విశాలాంధ్ర-దేవీపట్నం : ఇదీ ప్రజలు అధికారులకు మొరపెట్టుకుంటున్న తీరు చూసి అందరూ అశ్చర్య చకితులు అవుతున్నారు.మండలంలో మండల కేంద్రమైన ఇందుకూరు పేటకు దగ్గరలో కంభలపాలెం జంక్షన్ నుంచి ఎస్.రామన్న పాలెం వరకు సుమారు ఆరు కిలోమీటర్లు రోడ్డు వేసి సుమారు ఇరవై సంవత్సరాలు అవుతుంది. కాంట్రాక్టర్ నిర్వాహకం వలన అనతికాలంలోనే అద్వాన్నంగా మారింది. ప్రస్తుతం ఆ రోడ్డులో పాదచ్చారులు సైతం రోడ్డు వెంబడి ద్విచక్ర వాహనాలు తో తిరగలేని పరిస్థితి. ఆ రోడ్డు లో సుమారు నాలుగు గ్రామాలు ఉన్నాయి. ఏది అవసరం వచ్చినా ఇందుకూరు పేట వెళ్ళాల్సిందే. సీతానగరం కోరుకొండ మండలాలకు దగ్గర మార్గం. మైదాన ప్రాంత మండలాలకు ఆనుకుని ఉన్న అభివృద్ధి లో మాత్రం అంతంత మాత్రమే. ఇక్కడ గిరిజనేతరులే అధికంగా ఉండటం వలన వచ్చిన అధికారులు పట్టించుకోరు అనే అపవాది ఉంది. ఇప్పటికైనా రోడ్డు తిరిగి వేయటానికి అధికారులు సహకరించాలని కోరుతున్నారు.

రబీలో రెండవ పంటపై రైతులతో సిబ్బంది చర్చ, అవగాహన

విశాలాంధ్ర-జిమాడుగుల : మాడుగుల మండల స్థానిక సచివాలయ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ & రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో వరి పంట కోసిన వెంటనే ప్రతి రైతు రెండవ పంటగా వరి పంటనే కాకుండా పంట మార్పిడి గా ఈ రభి సీజన్ లో అపరాలు. మిల్లెట్స్ తో పాటు వేరుశనగ. మినుములు పంటలను రైతులు వేసుకోవాలని రైతుసాధికారసంస్థ వ్యవసాయ శాఖ సిబ్బంది కలసి రైతులకు అవగాహన కార్యక్రమం చేస్తూ రభి డ్రై సోయింగ్ పలు పంటలో వేరుశనగ. మినుములు విత్తనాలు వేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి వరప్రసాద్ అన్నారు "వ్యవసాయశాఖ నుండి మరియు రైతు వద్ద ఉన్న విత్తనాలు కలుపుకొని ప్రతి రైతు ఎకరానికి కనీసం పది కేజీలు పది నుండి 15రకాలు వేసుకోనెల రైతులకు అవగాహన కల్పించాలని రైతులు పండించే ప్రతి పంట ప్రకృతి వ్యవసాయపద్ధతిలోనే పందించాలని ఏటిపరిస్థితి లో కూడా విషపూరిత రసాయన ఎరువులు పురుగు మందులు వాడకుండా ప్రకృతి సేంద్రియ ఎరువులు ఆవు పేడ. ఆవు మూత్రంతో తయారు చేసి ప్రకృతి వ్యవసాయం రైతుల చేత చేయించాలని అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులతో అవగాహనమీటింగ్స్ కార్యక్రమలలోజరిగేటప్పుడు ప్రజాప్రతినిధులు పాల్గొని స్థానిక రైతులకు మీనుండి కూడాప్రకృతి వ్యవసాయం పై అవగాహన రైతులకు కల్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులను ఇంచార్జి మెద. ప్రసాద్ కోరారు. అలాగే స్థానిక ఎంపీపీ మాట్లాడుతూ గత 20సంవత్సరల పోడు వ్యవసాయం లో అనేక రకలైన పంటలు 20నుండి 25రకాల పంటలు కొండపోడు లో పండించి మంచి ఆరోగ్యవంతులుగా 100సంవత్సరలు దాటి బ్రతికే వారు ఇప్పుడు విషపూరిత రసాయన ఎరువులు వేస్తూ పండించిన పంటలు కొనుకొని తిన్నడం వలన అనేక రోగాలు బారిన పడుతున్నామని అందుకు రైతుసాధికారసంస్థ చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పండించే విదంగా మా వంతు కృషి చేస్తామని స్థానిక ప్రజా ప్రతినిధులు మండల ఎంపీపీ. సర్పంచ్లు అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయఅధికారి వరప్రసాద్, స్థానిక మండల ఎంపీపీ అప్పలరాజు గారు సర్పంచ్లు రాంబాబు. పాలమామిడి సర్పంచ్ రామకృష్ణ గారు స్థానిక టీడీపీ యువ నాయకులు కె.వి.ప్రసాద్ రైతు సాధికార సంస్థ సిబ్బంది ఎం.టీ. సింహాచలం, కాఫి ఎం.టీ. రామలింగం. యూనిట్ ఇంచార్జి మెద. ప్రసాద్. కృష్ణరావు.రైతు సాధికార సిబ్బంది. వ్యవసాయశాఖ %ఎనా. వీఆజూ% లు రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఎటపాక : భద్రాచలం పట్టణానికి చెందిన నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో గ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నేతాజీ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు గడ్డం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఆధునాతన వైద్య సదుపాయాలతో భద్రాచలం పట్టణంలో నేతాజీ హాస్పిటల్‌ను స్థాపించినట్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో లాప్రోస్కోపిక్ సర్జరీలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు. లాప్రోస్కోపిక్ సర్జరీలు చేయించుకోవడం వలన తక్కువ నొప్పి, తక్కువ కోత, త్వరగా కోలుకోవడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని రకాల లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 100 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమ హాస్పిటల్‌లో 24 గంటలు ఆర్థోపెడిక్, లాప్రోస్కోపిక్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ శ్రీనివాసరావు గడ్డం తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లంపాటి నర్సింహారెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 40 లక్షల నిధులు దుర్వినియోగం అవాస్తవం

రాజకీయ దురుద్దేశ్యంతోనే నాపై నా భర్తపై ఆరోపణలు
జామిగుడ సర్పంచ్ తెరవాడ అన్నమ్మ, భర్త వెంకటరావు

విశాలాంధ్ర-పాడేరు : పెదబయలు మండలం మారుమూల జామిగూడ పంచాయతీ లో పంచాయతీ నిధులు రూ. 40 లక్షల నిధులు దుర్వినియోగం సర్పంచ్, ఆమె భర్త చేశారంటూ వస్తున్నా ఆరోపణలు అవాస్తవమని, ఇది కేవలం రాజకీయ దురుద్దేశ్యంతోనే నాపై, నా భర్తపై ఆరోపణలుచేస్తున్నారని జామిగుడ సర్పంచ్ తెరవాడ అన్నమ్మ, భర్త వెంకటరావు అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జామిగుడ గ్రామ పంచాయితీలో సుమారు రు.40లక్షలు నిధులు దుర్వినియోగం అయినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఇదంతా కొంతమంది పనిగట్టుకుని చేసిన పని అని తాము చేసినా అభివృద్ధిని చూసి ఓర్వలేక మాపై నిందారోపణలు చేస్తున్నారే తప్ప మరొక్కటి కాదని, మంజూరైన నిధులకు సంబంధించి చేసిన పనులకు సంబంధించిన రికార్డులు సజావుగానే ఉందని అన్నారు. జామిగుడ గ్రామ పంచాయితీలో పరిపాలన వ్యవస్థ ఏర్పడినప్పటి నుండీ అత్యధికంగా సుమారు 40 సంవత్సరాలపాటు ఏక చత్రాధిపత్యంగా ఒకే కుటుం బానికి చెందిన వారు (జర్సింగి బాలంనాయుడుకుంబం) సర్పంచులుగా చేస్తూ, జెడ్పిటిసిలుగా రెండు మార్లు, ఎంపీపీలుగా రెండు మార్లు పెదబయలు మండలాన్ని ఏలారన్నారు.కానీ సొంత గ్రామం, పంచాయితీ జామిగుడ అభివృద్ధిని గాలికి వదిలేసి తమ స్వలాభం చూసుకొని ఆస్తులు కూడగట్టుకున్నారని ఆరోపించారు. ప్రజలు త్రాగడానికి కనీసం మంచినీరు, నడవడానికి ఖాళీబాట, చస్తే స్మశానానికి వెళ్ళడానికి కూడా జానెడు జాగా లేకుండా గతంలో పరిపాలించిన నాయకులు తీరును విసిగిపోయినా పంచాయితీ ప్రజలు చైతన్యం పొంది తమ మీద నమ్మకాన్ని ఉంచి 2021 లో జార్సింగి కుటుంబానికి చెందిన వ్యక్తిపై పోటీ కి దించి ప్రజలు మాకు పట్టం కట్టారని , ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అప్పటి పాడేరు ప్రాజెక్టు అధికారులు రోణంకి గోపాలకృష్ణ, సబ్-కలెక్టర్ లు ప్రోజెక్టు ఆఫీసర్ వి. అభిషేక్, అల్లూరి సీతారామరాజు జిల్లా గత కలెక్టర్ సుమిత్ కుమార్ ను స్వయంగా కలిసి పంచాయితి ప్రజులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళ్ళకు కట్టినట్టుగా వివరించి, వినతి పత్రాలు ఇచ్చి, స్వయంగా మా పంచాయితీలో పర్యటించాలని కోరడంతో, చలించి పోయిన అధికారులు వెంటనే స్పందించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయడమేగాక అప్పటి పి ఓ రోణంకి గోపాలకృష్ణా రోడ్డు మార్గం లేక గుర్రంపై ఎక్కించుకుని తీసుకు వెళ్ళి చూపించడం జరిందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు నా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని ఆపసోపాలు పడుతూ తీసుకునివెళ్ళి చూపించడంతో స్వయంగా పర్యటించిన అధికారులు జామిగుడ నుండి ఒరిస్సా బోర్డర్ , జామిగుడ నుండి ఇంజరీ, జాయగుడ నుండి పిట్టలు బొర్ర(తారాబు) జలపాతం రెండువైపులా రోడ్లు మంజూరు చేయడంతో అన్ని ప్రాంతాల మారుమూల గ్రామాలను కలుపుతూ ఫార్మేషన్ రోడ్లు వేయడం జరిగందని ,దాంతో ప్రజలకు రవాణా కష్టాలు కొంత వరకు తీరిందని అన్నారు.మరికొన్ని రోడ్లను బి టి. రోడ్లుగా మార్చలని ప్రతిపాదాలు పంపించటం జరిగిందన్నారు. అంతే కాక కుమదు నుండి బుసిపుట్టు,ఒరిస్సా బోర్డర్ కు వెళ్ళి బి.టి. రోడ్లను అప్పట్లో మావోయిస్టులు అడ్డుకుని ఏమైనా చేస్తారేమోననే భయంతో ఆయా గ్రామాల ప్రజలను చైతన్యం చేసి ప్రతిరోజూ రాత్రువేళల్లోవందల మందితో (ప్రొక్లైన్లుకు)వాహనాలకు ఏమి జరగకుండా కాపు కాయించి రోడ్డు వేయించిన ఘనత తమదేనాన్నారు. జామిగుడ గెడ్డవద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు అధికార్లను వేడుకోగా నీధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయుటకు పనులు ప్రారంభించగా జర్సింగి కుటుంబ సభ్యులు దాన్ని కూడా అడ్డుకొని పనులు నిలుపుదల చేస్తారని విమర్శించారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రజల ముందు నిలబడలేక, తమ ముఖాలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియక, గత 40 యేళ్ళలో జరగని అభివృద్ధి మా హాయంలోనే జరిగిందనే అక్కస్సుతో, సహించలేక కుటీల రాజకీయలు ప్రదర్శిస్తూ ఎక్కడ ప్రజలు తమను అసహ్యించుకుంటారోననే భయంతో, భవిష్యత్ లో ఇకపై పంచాయతీలో పోటి చేసి గెలవాలేమని, వారి ఆటలు ఇక సాగవని రాజకీయంగా సమాధి అవుతామని వారి భవిష్యత్ అంధకారం అవుతుందని ఆయోమయంతో కొట్టుమిట్టులాడుతూ కొంతమంది బ్రోకర్లను ప్రేరేపించి మాపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు.తాము చేసినా అభివృద్ధిని చూసి గ్రహించాలని, తప్పుడు ఆరోపణలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హితవు పలికారు. దమ్ముంటే నాపై పోటీచేసి రాజకీయంగా ఎదుర్కోవాలే తప్పా లేనిపోని ఆరోపణలు చేసి పరువుకు భంగం కల్పిస్తే ఎటువంటి వారినైనా క్షేమించేది లేదని అటువంటి వారిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.